VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

సంపుటి 18. సంచిక 161] విజయవాడ 9—9—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు: ఆదివారం సంచిక 15 పైసలు

	విజయవాడ ద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44 00	....	రు. 58 00
6 నెలలకు	రు. 22 00	....	రు. 29 00
3 నెలలకు	రు. 11 25	....	రు. 14 50
1 నెలకు	రు. 3-75	....	రు. 5-00

ఒకే రోజున బీహార్‌లో మధ్యంతర ఎన్నికలు

పాట్నా, సెప్టెంబరు 8

బీహార్ రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న మధ్యంతర ఎన్నికలను ఒక్క రోజులోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఒక్క రోజులోనే ఎన్నికలు జరగాలన్న సూచనను ఎన్నికల సహాయాధికారి సరియూన్ తోసిపుచ్చాడు. రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆమోదించింది. ఎన్నికల తేదీని త్వరగానే ఎన్నికల సహాయాధికారి ప్రకటించవచ్చును.

వార్సా మిత్ర సైన్యాలచే జెక్ పశ్చిమ సరిహద్దులరక్షణ

మాస్కో, ఒప్పందం ప్రకారం త్వరలో జెక్ నాయకులచే అధికార ప్రకటన

జెక్ కమ్యూనిస్టుపార్టీ జిల్లా శాఖలకు ఒప్పందం వివరాలపై నివేదిక

ప్రాగ్, సెప్టెంబరు 8

జెకోస్లోవేకియా పశ్చిమ సరిహద్దుల అరక్షితస్థితి దృష్ట్యా వార్సా మిత్రరాజ్యాల సైన్యాలు ఈ సరిహద్దు భద్రతకు బాధ్యత వహించనున్నాయి. మాస్కోలో ఆగస్టు 28 న తేదీన జెక్ సోవియట్ ఒప్పందం ప్రకారం త్వరలో జెకోస్లోవేకియా ఇందుపై అధికారరీత్యా ప్రకటన చేయనున్నది.

జెకోస్లోవేకియా పశ్చిమ సరిహద్దులు పురక్షితంగా లేవన్నవిషయాన్ని జెక్ నాయకులు మాస్కో సంభాషణలలో అంగీకరించారు. ఈ సరిహద్దులను వార్సా మిత్రరాజ్యాలపైన్యాలు రక్షించాలని అంగీకరించారు.

మాస్కో ఒప్పందంలోని ఈ వివరాలను ఇప్పుడు జెకోస్లోవేకియా పత్రికలు వివేదించుతున్న దృష్ట్యా ఇంతవరకు ఈ ప్రకటనను అధికారరీత్యా వెల్లడించలేదు.

జెక్ నాయకులు మాస్కోలో సంభాషణలు జరుపుతుండగా వారు ప్రాగ్‌నగరంలో జరిగిన జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టి 14 వ మహాసభ చెల్లదని ఇదివరకే ప్రకటించడం జరిగింది. సోవియట్ సైన్యాలు జెకోస్లోవేకియాలో ఉన్నప్పుడు తమ్మాయాలు సహకరించినవారిపై చట్టపర్యవసానాలు తీసుకోరాదనుకూడా జెక్ పార్టి ఏ యించింది

అమెరికా దురాక్రమణ విధానం నిక్సన్, హంఫ్రీలో తేడాలేదని 'టాస్'

మాస్కో, సెప్టెంబరు 7

వియత్నాం, చెకోస్లోవేకియా ప్రాంతాలలో అమెరికా దురాక్రమణ విధానాలను బలపర్చడంలో అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ పార్టి తరపున పోటీ చేస్తూ ఉన్న హంఫ్రీకి, రిపబ్లికన్ పార్టీతరపున పోటీ చేస్తున్న నిక్సన్‌కి మధ్య ఏమాత్రం తేడా లేదని నేడు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఇజ్రాయిల్‌కు మామూలుగానే ఇతోధికంగా సహకరించాలని హంఫ్రీ తన పార్టీవేదికమీద చెబుతూవున్నారని అరబ్ దేశాలపై ఇజ్రాయిల్ ఆధిక్యతను కలిగించాలని నిక్సన్ చెబుతున్నాడని టాస్ ప్రకటించింది

డ్యూబ్‌చెక్‌తో కుజ్నెట్సోవ్ సంభాషణలు

ప్రాగ్, సెప్టెంబరు 8

జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టి ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్, సోవియట్ యూనియన్ ప్రధాన రాయబారి విక్టర్ కుజ్నెట్సోవ్‌ల మధ్య నిన్న ఇక్కడ నాలుగుగంటలపాటు సంభాషణలు జరిగాయి.

ఉభయ దేశాల మధ్య, కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాల గూర్చి వారు చర్చలు జరిపినట్లు అధికార ప్రకటన ఒకటి తెలిపింది.

కుజ్నెట్సోవ్ మాస్కోనుండి మొన్న ఇక్కడకు వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన జెక్ అధ్యక్షుడు స్వోబోడాను కలుసుకున్నారు.

నిన్న డ్యూబ్‌చెక్‌లో సంభాషణల అనంతరం ఆయన జెక్ ప్రధాని స్మెర్కోవ్‌ను కూడా కలుసుకున్నారు.

జెక్ నాయకులకు ప్రాగ్లా హెచ్చరిక

విప్లవ ప్రతీఘాతకశక్తుల ప్రమాదం పట్ల

మాస్కో, సెప్టెంబరు 8

జెక్‌లో "సాధారణస్థితి" నెలకొల్పేందుకు తొందర్యాలు తీసుకున్నా యింకా చేయవలసిన పని చాలావున్నదని నేడు ప్రాగ్లా జెకోస్లోవేకియా నాయకులను హెచ్చరించింది.

"సాధారణస్థితి" అంటే విప్లవ ప్రతీఘాతకశక్తులను జాగ్రత్తపరచి అణచివేయడమేనని ఈ శక్తులు ఇంకా చురుకుగానే ఎదిరిస్తున్నాయని ప్రాగ్లా పేర్కొంది.

జెకోస్లోవేకియా అంతర్జాతీయ విషయాల్లో వార్సానందు పైన్యాలు జోక్యం చేసుకోవడం లేదు వాస్తవ సాధారణస్థితి ఏర్పడగానే పైన్యాలు వెళ్లిపోతాయని ప్రాగ్లా తెలిపింది.

పెట్రికేసులతో ఖాడిల్కార్ చర్చలు

బొంబాయి, సెప్టెంబరు 8

నిన్న ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన సోవియట్ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఖాడిల్కార్ సాయంత్రం భారత రాష్ట్రపతి కేసులు వగైరా ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఇవి ఇలా వుండగా రాష్ట్రపతి కేసులు జరుపుకున్న సమ్మె నేడు 43 వ రోజు ప్రవేశించింది. సంభాషణలు నిన్న రాత్రి ప్రొద్దుపోయే వరకు జరిగాయి.

చర్చలలో పాల్గొన్న రాష్ట్రపతి కేసుల నాయకులలో శ్రీయుతులు భూషణరావు, ఎస్. వి. జోషీ మొదలైన వారున్నారు.

చాన్సెలర్‌తో కొత్తమంత్రుల భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

పత్రికా నివేదిక సమ్మె సందర్భంగా అఖిల భారత వార్తాపత్రికోద్యోగుల సంఘపు అధ్యక్షులు శ్రీ ఎస్. కె. కొల్హాట్కర్ నేడు లోకసభ్యత్రి చావన్‌ను కలుసుకున్నారు.

ప్రెస్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరును కూడా వీరు కలుసుకున్నారు.

రాజీ ఒప్పందాలు నుదిరే నూతనమైన మరియు ఢిల్లీలోని ఇతర వార్తాసంస్థల మేనేజ్‌మెంటులో కూడా చర్చలు జరుపుతామని ఉద్యోగుల సంఘ నేతలు పేర్కొంటున్నారు.

నెల్లూరు సినిమా వర్కర్ల విజయం

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు సెప్టెంబరు 8

వేతనాలకు సంబంధించిన ఒక వివాదం రాష్ట్ర ప్రభుత్వపైన సినిమా రోజు యజమానులపైన గెలిచి నెల్లూరు సినిమాహాళ్ల వర్కర్లు సమ్మెను విజయవంతం సాధించారు.

కనీస వేతనాల క్రింద రంగనాథన్, శేషమహాల్ యజమానులు ముగ్గురు కార్మికులను సరిలోనుండి తొలగించారు. ఈ వివాదం నెల్లూరు లేబర్ అధికారికి నివేదించబడింది.

అక్కడ జరిగిన ఒప్పందం ప్రకారం ఈ వివాదం లేబర్ కోర్టులో విచారించబడి తీర్పు వెలువడే వరకు ఈ ముగ్గురికీ వేతనాలు ఇవ్వడానికి యజమానులు అంగీకరించారు. అయితే తరువాత కొందరు స్థానిక రాజకీయ వేత్తల జోక్యం వల్ల ప్రభుత్వం ఈ వివాదాన్ని లేబర్ కోర్టుకు నివేదించడం జరగలేదు.

పరిస్థితుల్లోను సవాలు చేస్తూ యూనియన్ హైకోర్టులో రిట్ వేసింది. హైకోర్టు వివరణకు ప్రభుత్వ వర్గాలకు వ్యతిరేకంగా 10 రోజులక్రితం తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పు ప్రకారం ఈ ముగ్గురు వర్కర్లకు యజమానులు గత 3 సంవత్సరాల జీతాలు, కార్మిక న్యాయ సంఘం తీర్పు వెలువడేవరకు జీతాలు ఇవ్వవలసి వుంటుంది వివాదం కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడుతుంది (వి. వి.)

నేపాల్‌కు అరబ్ రాష్ట్రాల మద్దతు

కైరో, సెప్టెంబరు 8

భద్రతాసంఘంలో నేపాల్ సభ్యత్వాన్ని అన్ని అరబ్ రాష్ట్రాలు బలపరచేందుకు గత వారం అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో నిర్ణయం జరిగింది.

షిల్లాంగ్‌లో కొండ నాయకుల పోస్టర్లు

తక్షణమే కొండరాష్ట్రం ఏర్పాటు చేయాలని

షిల్లాంగ్, సెప్టెంబరు 8

అస్సాం ప్రభుత్వం కొండ ప్రాంతాల నుండి కొంగిపోవాలని నినాదాలుగల పోస్టర్లు నగరం అంతటా నేడు వెలిసాయి.

గత డిసెంబరులో అస్సాం అటోనమస్ కొండ నాయకుల సమ్మేళనం సమావేశంలో తీసిన నిర్ణయాలు కలుపుకుంటూ పోస్టర్లలోని నినాదాలు రూపొందించి బిగించారు.

కొండ రాష్ట్రం ఏర్పడేంత వరకూ ఎన్నికలుండేలేవు అని ఇంకా తదితర నినాదాలు ఆ పోస్టర్లలో వున్నాయి.

వరంగల్‌లో కుంభవృష్టి

వరంగల్ సెప్టెంబరు 8

గత 24 గంటలుగా వరంగల్‌లో కురుస్తున్న వర్షం నేటి ఉదయం 8 గంటలకు ఆగింది.

ఈ 24 గంటల కాలంలో 88.8 మిల్లీ మీటర్ల వర్షం పడ్డట్టు రికార్డు అయింది. ఈ వర్షాలు జిల్లా అంతటా పుష్కలమని వార్తలు అందాయి.

గత మూడు మాసాలుగా తీవ్ర అనావృష్టికి గురైన ఈ ప్రాంతంలో ఆరు కొద్ది విస్తీర్ణంలో వున్న పరిస్థితి అయినా పరిస్థితి కుదుటపడినట్లే అని ఇంకా తదితర నినాదాలు అందాయి.

రాష్ట్ర అనావృష్టి ప్రాంతాల్లో పర్యటనకు కేంద్ర బృందం

ఆంధ్ర ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 8

ప్లానింగ్ కమిషను సలహాదారైన శ్రీ డి. సాధే నాయకత్వాన ఒక పరిశీలక సంఘం ఆంధ్రదేశంలో అనావృష్టి పరిస్థితి ప్రత్యక్షంగా పరిశీలించింది. కేంద్రం చెప్పుదగు సహాయాన్ని సూచించేందుకు సెప్టెంబరు 16 వ తేదీనుండి 4 రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతోంది.

నిన్న ఇక్కడ జరిగిన అన్ని జిల్లాలకు చెందిన రాజకీయపక్షాల, ప్లానింగు సభ్యుల, ప్రతిపక్షపార్టీల నాయకుల సమావేశంలో యీ సంగతి ప్రకటించబడింది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆహార విల్వల విషయంలో అదుర్దా ఎక్కువగా లేదని సభ్యులతో చెప్పారు. మొత్తం 10 వేల చౌకదరోలు తెరవాలని నిర్ణయించినట్లు ఇదివరకే తెలిపారు. అవసరమైనన్ని చౌకదరోలను తెరవ వలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆజ్ఞలు జారీ చేశామనీ ముఖ్యమంత్రి చెప్పారు.

గత మూడు రోజులుగా చెప్పుకు మరుగుగా రాష్ట్రంలో కురిసిన వర్షాల వలన పంటల పరిస్థితి పెద్ద ప్రభావ ముద్ర వేయదనీ, అయినా, యీ విధానాలు అమలు చేయడం వల్ల కలిగే అనర్థం, వర్షం ప్రమాదం ఎంతలేదు పంటలను పండించేందుకు ప్రయత్నాలు జరుగవచ్చునని, అవసరమైతే విత్తనాలను వ్యవసాయ శాఖ రైతులకు అందజేస్తారని ఆయన అన్నారు.

జిల్లాలలో అనావృష్టి నివారణ పథకాలను ఆయా జిల్లాల జిల్లాపరిషత్తులు తయారు చేస్తాయి.

కరువు పనులు చేపట్టాలని విజ్ఞప్తి

అనావృష్టి పరిస్థితి అవసరమైన ప్రజలకు ఉపాధి కల్పించే నిమిత్తం తక్షణమే నాగార్జున సాగర్ మొదలగు ఆయకట్టు ప్రాంతంలో కాలువల త్రవ్వడం, గట్టు పోయడం మొదలగు అనావృష్టి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశానికి హాజరైన కొందరు సభ్యులు వాగ్దానం చేసారు. అనావృష్టి గురి అయిన ప్రతి తాలూకాకు కనీసం ఒక్కటి చొప్పున పథకాన్ని రూపొందించాల్సిందిగా జిలాకలెక్టర్లను అదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు.

త్రాగే నీటి సరఫరాకు తీర్చేందుకు సత్వర చర్యలు త్రవ్వకాలకై రిగ్గులు, డ్రిల్లింగ్ యంత్రాలను సమకూర్చుతున్నామని ఆయన అన్నారు.

భూగర్భ జలాలను తెలివైన వేసేటి నిమిత్తం సారం భూగర్భజలాలను కొలవాలని ఆయన అన్నారు.

రివెన్యూబోర్డు సభ్యుల పర్యటన

రాష్ట్రంలోని ప్రజల కష్టాలు పరిశీలనకు వచ్చివారంలో రెవెన్యూబోర్డు సభ్యులు బృందం పర్యటిస్తారని, నివేదిక కూడా రాష్ట్రాలు ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని మంత్రి తెలిపారు.

పౌరసరఫరాల మంత్రి శ్రీ వి. వి. రాజు సమావేశంలో అన్నారు. కర్నూలు, వరంగల్, విశాఖపట్నంలో ఈ నెల 16,17,18 తేదీలలో ప్రాంతీయ సమావేశాలు కూడా జరుపుతామని తెలియచేస్తిని.

అనంతపురంలో పర్యటన

ఈ బృందం అనంతపురం జిల్లాలో పర్యటించే నిమిత్తం జిల్లా కేంద్రానికి ఈ నెల 18 వ తేదీన వస్తుందని జిల్లా కలెక్టరు గత శుక్రవారం తెలిపారు.

గత కొద్దిరోజులుగా మంచివర్షం కురుస్తున్నా అది వ్యవసాయ అవసరాలకు సరిపోదని ఆయన అన్నారు. త్రాగే నీటికొరత ఆందోళనకరంగా వుందని లారీలతో నీరిస్తూ, హిందూపుర్ నుండి నీరు చేరుతున్నదని ఆయన జిల్లావారితో సమావేశంలో అన్నారు.

తనిఖీలు జరుపుతూ తనిఖీలు మిగతా ఎక్కువ ప్రాంతాలు ఇలా ఉపశమనం ప్రాంతాలనుండి ఈ జిల్లాకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు.

ఇబ్రహీం పట్నం సమితిలో కరువుపనులు

హైదరాబాదు, సెప్టెంబరు 8

ఇబ్రహీం పట్నం సంచారానికి సమితి కరువునివారణాధికారులు, కార్యక్రమాలు రూపొందించి పనులు చేపట్టినట్లు మండలాధ్యక్షులు తెలిపారు.

చెరువుల మరమ్మతు, రోడ్ల నిర్మాణం మున్నగు పనులపై వీరికి అప్పుడే అనావృష్టి నివారణలకు కల్పించవలసుంది.

పత్రికా సిబ్బంది 7 వ రోజు నిరసన

బొంబాయిలో

బొంబాయి, సెప్టెంబరు 8

బొంబాయిలో పత్రికా సిబ్బంది 7 వ దినం నేటి ఉదయం ఇక్కడ నిరసనలో నిరసన కార్యక్రమంలో చేపట్టబడ్డారు.

ఒప్పందాన్ని ఆమోదించే వరకు దీక్షలు జరిపి నిరసనను కొనసాగిస్తామని వారు తెలిపారు. విషయం పాత్రికేయులకు విదితమే.

నెల్లూరు జిల్లాలో కరువు పనులు

నెల్లూరు సెప్టెంబరు 8

కరువు నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో 33 వేల మంది వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించబడ్డారని పి. టి. ఐ వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

అంతర్జాతీయ అక్షరాస్యతాదినం

భారత్ లోనే ప్రపంచంలోని 50 శాతం నిరక్షరకుక్షులు

శ్రీ భగవత్ ఝా ప్రసంగ వాత్సు

న్యూఢిల్లీ సెప్టెంబరు 8

ప్రపంచంలోవున్న నిరక్షరాస్యుల్లో 50 శాతంవరకు భారత దేశం వున్నారని కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడిక్కడ విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేయబడిన రెండవ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా అన్నారు.

శ్రీ ఝా సభకు అధ్యక్షత వహించిన విద్యాశాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. కొఠారీ మాట్లాడుతూ, ప్రపంచంలోని నిరక్షరాస్యులు ఎక్కువగా ఆసియా ఖండంలోనే వున్నారని అన్నారు.

గత మూడు దశాబ్దాలలో నిరక్షరాస్యత విద్యాలయాలలో పరిమితం కాలేదనీ, నిరక్షరాస్యులు సంఖ్య నిరంతరంగా పెరిగిపోతుందనీ ఆయన అన్నారు.

మొత్తం ప్రపంచంలో 3400 లక్షలమంది నిరక్షరాస్యులు వున్నారు. వీరిలో 15-45 సంవత్సరాలమధ్య వయస్కులవారు 2 కోట్లమందిలో నిరక్షరాస్యతా నిర్మూలన నాదం కలేదని శ్రీ ఝా తన ప్రసంగంలో తెలిపారు. నల్గొండ సంఘర్షణ ప్రదేశాలలో పనిచేసిన విద్యను, విద్యావిధానం యొక్క అంతర్గత భాగంగా పరిగణించాలని శ్రీ ఝా తెలిపారు.

పౌరమిక హక్కులంటే తెలియని 7000 లక్షల ప్రజలు

ప్రపంచంలో 7000 లక్షల మంది ప్రాథమిక హక్కులంటే ఏమిటో తెలియనివి ఐ. రా. న. సమితి డాక్టరు డి. ఎస్ షెఫ్లర్ అన్నారు.

1960 - 1970 మధ్య నిరక్షరాస్యుల సంఖ్య 1100 లక్షలకు పెరిగిందనీ తదనంతరం నేటికి ప్రపంచంలో నిరక్షరాస్యుల సంఖ్య దాదాపు 8100 లక్షలకు పెరిగిందని ఆయన అన్నారు.

విద్యాసంస్థల సిబ్బంది ప్రదర్శన

వచ్చే శుక్రవారం రాష్ట్ర సచివాలయానికి

హైదరాబాద్, సెప్టెంబరు 8

కరువుభత్యాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల, పాఠశాలల ఉద్యోగులు వచ్చే శుక్రవారం ఇక్కడి సచివాలయానికి ఊరేగింపుగా వెళతారు.

ప్రభుత్వం అన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు 1961 జనవరి నుండే కరువుభత్యాన్ని చెల్లించాలని చేసిన చట్టం ఇప్పటికీ అమలు జరగడం లేదు. ఆ యా తేదీ నుండి ఇప్పటివరకు ఏ సంస్థకూడా హెచ్చింపు కరువుభత్యాన్ని ఉద్యోగులకు చెల్లించలేదని నేడు యిక్కడ ఉద్యోగుల యూనియన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఉద్యోగులు తమ ఓట్ల కోల్పోయారు. కనీసం కరువుభత్యం చెల్లించాలని బలమైన ప్రాతిపదికపై ప్రభుత్వం సంపదలు మినహా మరోమార్గం లేదని యూనియన్ ప్రకటించింది.

జనక్‌పూర్ వద్ద భూకంపం

కాఠ్మాండు, సెప్టెంబరు 8

భారత్-నేపాల్ సరిహద్దుల్లో పెద్ద పట్టణాల్లో ఒకటైన జనక్‌పూర్‌వద్ద గత రాత్రి భూకంపం సంభవించింది.

విద్యావ్యాప్తికి ఉపగ్రహం

యునెస్కో ఆధ్వర్యాన భారత్‌లో ఉపగ్రహాన్ద్వారా విద్యావ్యాప్తి పథకాన్ని అమలుజరిపే ప్రతిపాదన వున్నదని డాక్టర్ షెఫ్లర్ అన్నారు.

ఈ ఉపగ్రహాన్ద్వారా టెలివిజన్ ప్రసారాలను అభివృద్ధిపరచి జనాలకు పెరుగుదలకు అవకాశాలు, ఆదికోత్పత్తి ఆవశ్యకత నిరక్షరాస్యతా నిర్మూలన వ్యక్తిరేకపోరాటం తదితర విషయాలు గానించబడుతుంది.

రేడియో లైసెన్సుల పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

దేశంలో గత సంవత్సరం దాదాపు 11 లక్షలకు పెరిగిన రేడియో లైసెన్సుల సంఖ్య 1967 డిసెంబరు నెలాఖరుకు 75 లక్షలకు పెరిగింది.

వీటిలో 11.3 లక్షలు పైగా చిన్నతరహా ట్రాన్సిస్టర్లు. మిగిలినవి తక్కువ ఖరీదు రిసీవింగ్ సెట్లు వాటి సంఖ్య 375 వేలున్నది.

రాష్ట్రాల్లో అత్యధిక సంఖ్యలో 39 వేల లైసెన్సులు మహారాష్ట్రలో వున్నాయి. తరువాత పశ్చిమబెంగాల్‌లో 600 వేలచొప్పున లైసెన్సులు వున్నాయి.

1968 వ సంవత్సరం రేడియో లైసెన్సుల ఫీజు కింద 8.35 కోటి రూపాయలు వసూలయ్యాయి.

పెట్టుబడిదారీ దేశాలతో వాణిజ్యాన్ని పెంచుకుంటున్న చైనా: సోషలిస్టుదేశాల్తో తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

1967లో పెట్టుబడిదారీ దేశాలతో తన వాణిజ్యాన్ని చైనా పెంచుకుంది. సోషలిస్టు దేశాలతో తగ్గించుకుంది.

పెట్టుబడిదారీ దేశాలు, బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా మొదలగు తన వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుకుంది. అస్ట్రేలియాతో వాణిజ్యం ఈ సంవత్సరంలో ఒక్కసారిగా 39 మిలియన్ల పౌండ్లనుండి 82 మిలియన్ పౌండ్లకు పెరిగింది.

ఇందుకు విరుద్ధంగా సోవియట్ యూనియన్, పోలెండు లాంటి సోషలిస్టు దేశాలతోనూ, అల్బేనియా, అల్జీరియా రాజ్యాలతోనూ తన వాణిజ్యాన్ని చైనా తగ్గించింది.

సోవియట్‌లో 1966 లో 113 మిలియన్ పౌండ్ల వాణిజ్యం జరగగా 1967 లో దాదాపు 31 మిలియన్ పౌండ్లకు తగ్గించింది. పోలెండ్‌లో 1966 లో 18.6 మిలియన్ పౌండ్లు వుండగా 1967 లో అది 16.8 మిలియన్ పౌండ్లకు తగ్గిపోయింది.

సింహళం, బర్మా, ఆస్ట్రేలియా, జపాన్ లాంటి ఆసియా, అరబ్బు దేశాలతో కూడా చైనా తన వాణిజ్యాన్ని గణనీయంగా తగ్గించుకుంది.

మార్క్సిస్టు పార్టీ విమర్శ

కలకత్తా సెప్టెంబరు 8

జెకోస్లోవేకియాలో సోవియట్ జోక్యాన్ని ఖండించి చైనా పైలెట్టిన మార్క్సిస్టుపార్టి పోలిట్‌బ్యూరో ఆశ్చర్యం వెలిబుచ్చింది.

జెకోస్లోవేకియా లో అమెరికా సామ్రాజ్యవాదులు, విప్లవ ప్రతీఘాతకశక్తులు దుష్ప్రయత్నాలను చైనా గుర్తించ లేకపోయిందని విమర్శించింది.

40 వేల సిమెంటు వర్కర్ల నిరసన సమ్మె

ఈ నెల 20 వ తేదీన

హైదరాబాదు, సెప్టెంబరు 8

దేశంలోని దాదాపు 40 వేల మంది సిమెంటు కార్మికులు ఈ నెల 20 వ తేదీన నిరసనసమ్మె చేయబోతున్నారు.

యజమానులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ధోరణికి అందుకు వత్తాసు పలకటమూ ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా వున్నందుకు నిరసనగా ఈ సమ్మె జరుగుతుందని భారత్ సిమెంటు వర్కర్ల అధ్యక్షులు శ్రీ హెచ్. ఎస్. త్రివేది అన్నారు.

సమ్మెలోజరిగే ప్రదర్శనలు జరిపి బహిరంగ సభలు ఏర్పాటు చేయవలసిందిగా ఆయన సిమెంటు వర్కర్లను కోరారు.

మంచిర్యాల సిమెంటు కార్మిక నాయకుని ప్రకటన

సిమెంటు వేతనసంఘ సిఫారసులను పెరుగుదరవలసిందిగా ప్రభుత్వాన్ని కార్మికులు కోరిన క్రమంలో వ్యవహారమంతా వ్యవహారమైంది. అంతేకాకుండా మేనేజ్‌మెంటులు ఆమోదించిన సిఫారసులను ఆమోదించిందని మంచిర్యాల సిమెంటు వర్కర్ల యూనియన్ కార్యదర్శి ఎ. రామ్ ప్రకటనలో తెలిపారు.

అందువల్ల గత్యంతరం లేక దేశంలోని మొత్తం 83 సిమెంటు ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికులు సమ్మె చేయవలసి వచ్చిందని ఆయన అన్నారు.

నికొలాయ్ అకిమోవ్ మృతి

మాస్కో, సెప్టెంబర్ 7

రెడ్ గార్డ్ కామ్రేడ్ నికొలాయ్ అకిమోవ్ మన్నరణించారని సోవియట్ అధికార వార్తా సంస్థ తెలియచేసింది. ఆయన వయస్సు 83 సంవత్సరాలు.

ఎమర్జెన్సీ సమ్మెలో రాయవరం

రాయవరం సమ్మె ఎమర్జెన్సీ సమ్మెలో రాయవరం నాగుపర్తి మొన్న ఎమర్జెన్సీ సమ్మెలో ఎక్కడికక్కడే పూర్తి సమ్మెలో చేరారు.

ఎమర్జెన్సీ సమ్మెలో

కార్మిక నాయకుని ప్రకటన

ఏ సిమెంటు వేతనసంఘ సిఫారసులను పెరుగుదరవలసిందిగా ప్రభుత్వాన్ని కార్మికులు కోరిన క్రమంలో వ్యవహారమంతా వ్యవహారమైంది. అంతేకాకుండా మేనేజ్‌మెంటులు ఆమోదించిన సిఫారసులను ఆమోదించిందని మంచిర్యాల సిమెంటు వర్కర్ల యూనియన్ కార్యదర్శి ఎ. రామ్ ప్రకటనలో తెలిపారు.

అందువల్ల గత్యంతరం లేక దేశంలోని మొత్తం 83 సిమెంటు ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికులు సమ్మె చేయవలసి వచ్చిందని ఆయన అన్నారు.

5 లక్షల తంతి, తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

'సెప్టెంబర్ 19' సమ్మె ప్రాతిపదిక మాత్రమే అని ప్రభుత్వానికి శ్రీ జ్ఞానయ్య హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 7

5 లక్షలమంది తంతి-తపాలా ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించక పోయినట్లయితే, నిరవధిక సమ్మె ప్రారంభం కాగలదని పి. అండ్. టి. ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. జ్ఞానయ్య హెచ్చరించారు.

నిన్న ఇక్కడ ఒక విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఆయన 'సెప్టెంబరు 19' ఒక రోజు సమ్మె మాత్రమే సమ్మెకు ప్రాతిపదిక మాత్రమేనని హెచ్చరించారు.

"సమస్య ఎలా పరిష్కరించబడుతుందో ఎదురుచూస్తున్నాం" అని కేంద్ర హోం మంత్రి చావన్ ఎదురుచూస్తున్నారు. ఆయన ఇలా అన్నారు.

కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోయినట్లయితే 'సెప్టెంబరు 19' సమ్మె విస్తరించగలదనీ ఆయన హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్మికుల సంయుక్త కార్యాచరణ సమితి తరఫున ఆయన ఈ ప్రకటన చేశారు.

కేంద్ర సంయుక్త కార్యాచరణ సమితిలో శ్రీ జ్ఞానయ్య సభ్యులు.

'సెప్టెంబరు 19' సమ్మెకు గుంతకల్లులో సన్నాహాలు

గుంతకల్, సెప్టెంబరు 8

'సెప్టెంబరు 19' సమ్మె సన్నాహాల కోసం నేడిక్కడ సమావేశమైన దక్షిణ రైల్వేమజ్దూర్ యూనియన్, దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, దక్షిణ రైల్వే కార్మిక సంఘం, తంతి, తపాలా ఉద్యోగుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఆఫీస్ సంస్థ ఎంప్లాయీస్ అసోసియేషన్ రైల్వే రైల్వే పోర్టర్స్ యూనియన్, ప్రతినిధులు ఒక సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఎన్నుకున్నారు.

కార్యాచరణ సంఘ కార్యదర్శులుగా శ్రీ వి. రామకృష్ణ, ఎం. రామచంద్రయ్య, శ్రీ కె. ఎస్. ఎస్. కార్యదర్శిగా శ్రీ డి. గోపాలయ్య ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర

1968, సెప్టెంబరు 9 సోమవారం

పై పై చికిత్సల ప్రయోజనం ఏమిటి?

వ్యాధి ఒకటైతే మందు ఒకటి వేయడంవల్ల ప్రయోజనం లేదు సరికదా ఇందువల్ల ఇంకా అనేక దుర్లక్షణాలకు ప్రమాదాలకు కూడా దారి తీయవచ్చు. అంతేకాదు. అసలు రుగ్మతను వదలి చేసే పై పై చికిత్సలవల్ల కూడా ఫలితం ఏమీ ఉండదు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో "ఆందోళనకరమైన"విధంగా తక్కువ శాతం ఓట్లు పోలవుతున్నాయనీ అందువే చటుందా ఓటింగును నిర్బంధం చేయాలనీ ఉదక మండలంలో జరిగిన ఎన్నికల ప్రధానాధికారులు సమావేశంలో ఎన్నికల చీఫ్ కమిషనర్ శ్రీ సేన్ వర్మ చేసిన సూచన అటువంటిదే.

శ్రీ వర్మ చెప్పినట్లు "ఆందోళనకరంగా" తక్కువ శాతం ఓట్లు పోలుకావడానికి కారణాలు ఏమిటి? పోటీచేసిన అభ్యర్థులెవరూ తమకు యిష్టంగాక తమ ఓటు వినియోగించరాదనే విముఖతవల్ల కావచ్చు. ఇది రాజకీయంగా చైతన్యంపొందిన రాజకీయ వివక్షణను ప్రయోగించదగల వర్గాల సంగతి.

కాని ఆందోళన పడవలసినంత శాతంఓట్లు పోలు కాకపోవడానికి ప్రధానకారణం నేటిఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధపోకడలతో ఒకపెద్ద తతంగంగా, వ్యాపారంగా తయారైపోవడమే; సమాజంలోని ధనాఢ్యవర్గాలు తమఆర్థిక ప్రాబల్యాన్ని ఉపయోగించుకొని తమ ప్రత్యర్థులు గెల్వొందకుండా చేయడానికి అశేషసంఖ్యలో ఓటర్లను నిర్బంధించివారినిఓటుచేయకుండా చెయడమేగాక మద్దతుగలధనవంతులు వెదజల్లి వారిని మభ్యపరచడమే: ఒక్కమాటలో నేటిసమాజంలోని ఆర్థిక అసమానతలే ఎన్నికలు ఒక ప్రహసనంగా తయారుకావడానికి, స్వేచ్ఛగా ఓటింగులో పాల్గొనకుండా రకరకాల నిర్బంధాలను అమలుజరపడానికి కారణమవు తున్నాయి.

అందుచే మున్ముందు చేయవలసినదని సమాజంలోని ధనాఢ్య వర్గాలు పేదలైన ఓటర్లను నిర్బంధించి వారు తమ ఓటు హక్కు వినియోగించకుండా చేస్తున్న సందర్భాల్లో వారిని కఠినంగా శిక్షించడానికి అనువుగా ఎన్నికల చట్టంలో నిబంధనలను రూపొందించాలి. అంతేకాని నిర్బంధ వోటింగ్ ద్వారా ఈ లక్ష్యం నెరవేరదు

పోలింగ్ బూత్‌లకు ఓటర్లను చేరవేయడానికి వాహనాల వినియోగం కూడా నేడు ఎన్నికలలో పెద్ద యెత్తున జరుగుతున్న అక్రమ పద్ధతి.డబ్బుకల వర్గాలు తమ ధనాన్ని ఉపయోగించి వందల కొలది వాహనాలను కిరాయికి తీసుకొని తమ ప్రత్యర్థులపై ఆధిక్యతను పొందుతున్నాయి.

కాని ఈ అన్నిటిని మించినదీ, నేడు ఎన్నికలను ఒక పెద్ద వ్యాపార సాధనంగా చేస్తున్నది అభ్యర్థులు ఖర్చు పెడుతున్నడబ్బు. ఇటీవల ఆంధ్ర దేశంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సైతం ఒక్కొక్క నియోజకవర్గానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చుపెట్టిన ఉదంతాలున్నాయి. కడకు పంచాయతీ ఎన్నికలకు కూడా వార్డుకు పది, ఇరవై వేలు ఖర్చుపెడుతున్నారు ఇక జనరల్ ఎన్నికలలో ఒకొక్క చోట రు. 20 లక్షలకు పైగా ఖర్చుపెడుతున్న ఉదాహరణ లున్నాయి. ఈ విధంగా డబ్బు వెదజల్లి ఎన్నికలలో గెల్వొందుతున్నపుడు ఇవి ఎన్నికలని అనడంకంటే లాభపాటి వ్యాపారం అనడమే సముచితం కాగలదు. అందుచే ఎన్నికల ఖర్చులు తక్కువ చూపి లక్షలు ఖర్చుచేసి ఎన్నికకావడాన్ని నిరోధించనంత వరకు నేటి ఎన్నికలను ధనాఢ్యవర్గాలు ఒక పెద్ద బూటకంగా తయారుచేసే అవకాశం ఉండనే ఉన్నది

దొంగవోట్ల బెడదకూడా నేటి ఎన్నికలలో ఒక ప్రధాన రుగ్మతగా ఉంది. జాబితాలో దొంగ వోట్లు, పోలింగ్ సమయంలో ఒకరి ఓటును మరొక వ్యక్తిచే వేయించడం మున్నగునవి చెలామణి అవుతున్నాయి.

ఎన్నికైన అభ్యర్థులను ధనాధిక్యతతో కొనివేయడం నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం పొడసూపిన పెద్ద రుగ్మత. దీనిని అరికట్టాలంటే నియోజకవర్గ వోటర్లకు తమ అభ్యర్థిని వెనక్కు పిలిచే అధికారం ఉండాలి. కంపెనీల వివాహాల ద్వారా రాజకీయ రంగాన్ని కలుషితం చేస్తున్న దుష్ట పద్ధతినికూడా అరికట్టాలి

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అడుగునుంచి దొలిచివేస్తున్న ఆర్థిక అసమానత్వాన్ని, దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించబడుతున్న ఆర్థిక విధానాన్ని రద్దుచేయకుండా ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయనుకోవడం కల్ల. నేడు పెచ్చుపెరిగిపోయిన రకరకాల అవినీతికర పద్ధతులు సమసిపోతాయని అనుకోవడం భ్రమ అసలు రుగ్మతలను నిర్మూలించకుండా పై పై చికిత్సలవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సుస్థిరం కాజాలదు.

తిరువు పనులకై రు. 50 వేల కేటాయింపు

బద్వేలు తాలూకాకు

బద్వేలు, సెప్టెంబరు 8

కడపజిల్లా బద్వేలు తాలూకాలో కడపు పనులకు రు. 50 000 కేటాయించినట్లు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శికి జిల్లా కలెక్టరు తెలియజేశారు.

సెప్టెంబరు 4న తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కలెక్టరు వద్దకువెళ్లి మెమోరాండం సమర్పించగా ఈ క్రింది సమాచారం తెలిపారు:

కలెక్టరు సమాధానం యిస్తూ యిప్పటికే తాలూకాలోని కొన్ని గ్రామాలు నీళ్ళు లేక కరువు పనులు కోరినట్లు 60,000 పైకం మంజూరు చేసినామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, నిన్న నీటి సాదుపు సలహా సంఘం సమావేశంలో కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతం నుండి ఎన్నిగానం తెప్పించి పనులు చేస్తామని అన్నారు. త్రాగునీటి కరువు గురించి తాను చేయగలిగినదంతా చేస్తానన్నారు.

వడమాను, తుమ్మడుమాడపల్లి, తువ్వపల్లి వుర్లినీరు గ్రామాల ప్రజలు మాకు కరువు పనులు, పాడిపశువుల కొరకు కలెక్టరుకు అర్జీలు సమర్పించారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ

సెప్టెంబరు 12 న కేంద్ర నిర్ణయం

షిల్లాంగ్, సెప్టెంబరు 7

అస్సాం పునర్వ్యవస్థీకరణ విషయమై కేంద్ర ప్రభుత్వ ప్రకటనకోసం అస్సాం మైదాన కొండ ప్రాంతాలవారు, అస్సాం ప్రజలూ, ప్రభుత్వమూ అంతా ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సెప్టెంబరు 12 నాటికి వెలువడ వలసివుంది.

అస్సాంలోని కొండజిల్లాలను కలిపి వాటిని స్వయంపాలిత అంతరాష్ట్రంగా చెయ్యాలి. లేక కేంద్రపాలిత ప్రాంతంగా చెయ్యాలన్న కేంద్రప్రభుత్వపు యోచనల ప్రకటనకు అఖిలపక్ష కొండజాతుల మహానేత మినహాగా అస్సాంరాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ తమ ప్రాతిపదికలను తెలిపాయి. అఖిలపక్ష కొండజాతుల మహాసభ మాత్రం యింతవరకు యీ విషయమై తమ అభిప్రాయాన్ని తెలియ చేయ్యలేదని తెలుస్తోంది.

అస్సాంలోని కొండ ప్రాంతాలన్నింటిని కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలన్నది మహాసభవారి డిమాండ్. కేంద్ర ప్రభుత్వం ప్రకటన అలాగుకుండా, మహా సభ ప్రతినిధులు మిగిలిన కొండప్రాంతాలన్నీ మైదాన ప్రాంత రాష్ట్రంలో చేరాలా, కొండ ప్రాంత రాష్ట్రంలో చేరాలా అనేది తర్వాత తెల్పుకోవచ్చునని చెప్తోంది.

అస్సాం రాష్ట్ర కాపవనశ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాలు: స్వతంత్రంగా కేంద్ర ప్రభుత్వం తమ ఎన్నికలను ఇలా వంతంగా రద్దుచేయడానికి అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైదొంగవలసి ఉంటుందని ప్రధాన మంత్రికి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చారిలో తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ నూతన ప్రతిపాదనలు తమను తరిగిలే తమ్మాం రాష్ట్రం ఎన్నిస్తుత్తు పోతుందని, ఈగాన్య సరిహద్దు ప్రాంతం ప్రమాదంలో పడుతుందని కూడా శ్రీ చారిలో అన్నారు.

ఆగస్టు 28 న జరిగిన కాంగ్రెస్ వారిచ విస్తృత సమావేశం కేంద్రం సూచనలను ఏకగ్రీవంగా తిరస్కరిస్తూ, ఆలోక మహాసభ తమ ప్రతిపాదన పట్ల తమ అభిప్రాయాన్ని తెలుపుతుందేమోనని, అంతవరకూ, కేంద్రం తమ వ్యతిరేకతను గౌరవించి చెయ్యక పోతే అస్సాం కాంగ్రెస్ వారిచ ప్రతి పాదనను పూర్తిగా బలపరుస్తుందని హెచ్చరించారు.

అస్సాం కొండజాతి సమావేశం కేంద్ర నిర్ణయాన్ని ఏకగ్రీవంగా త్రోసిపుచ్చింది. ప్రతిపక్ష పార్టీలకూడా కాంగ్రెస్‌తో కలసి ఒకటి చేశాయి.

అఖిలపక్ష కొండ సమావేశం మహాసభ కొనసభలో తన వాదాన్ని కొట్టివేసిందని కొనసభ సమ్మతిచేత మీరు మాకాంవెనుక నే వాడినాయి చేయాలని, అస్సాం ప్రభుత్వంతో తనకున్న సంబంధాలను త్రెంపేసుకుంది.

1967 జనవరి 18 న తరగతి ప్రభుత్వం ఎన్నికకు, రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులతో సుదీర్ఘ చర్చ జరిపిన పిమ్మట అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణను అంగీకరిస్తూ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తమ పాత ప్రకటన నిస్సారం అంగీకరించిన మహాసభ ఆలోచించాలి.

కొండ ప్రాంతాలనుండి అస్సాం ప్రభుత్వాన్ని కొంతమంది ఆసాంతా ఎదగక్రోశ పడుతున్నారు కైనప్పటికీ ఎన్నికలు ఎన్నికలు ఒక ఎన్నికలు ఒక ఎన్నికలు ఒక

మాస్కో ఒప్పందంపై ద్విపక్ష చర్చలు

జెక్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షవర్గ నిర్ణయం

(ప్రాగ్, సెప్టెంబరు 7)

జెకోస్లోవేకియాలో వార్సా సేనల ప్రవేశం తరువాత కుదిరిన మాస్కో ఒప్పందాన్ని నెరవేర్చేందుకు ప్రత్యక్ష సంప్రదింపులు జరపడం అవసరమని జెకోస్లోవేకియా అధ్యక్షవర్గం ప్రకటించింది.

పార్టీ నాయకుడు అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ అధ్యక్షతన గతరాత్రి పార్టీ అధ్యక్షవర్గ సమావేశం జరిగింది.

"మాస్కో ఒప్పందానికి సంబంధించిన తుదియవతలి ప్రతిపాదనలు విధ్వంసమైన బాధ్యతాయుతమైన పరిశీలనకు జరపడానికి పరిస్థితులు కల్పించబడినవి" అని ఆ సమావేశానంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు.

"మన రాజ్యాధికార కార్యక్రమం అభివృద్ధికి, పోషణకు నిర్మాణం కొనసాగించుకు అత్యంత అనుకూల పరిస్థితులు కల్పించబడతాయి" అని డ్యూబ్‌చెక్ దిన్న జాతీయ సంఘటన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

పార్లమెంటులో ఒకే పక్షంగా వ్యవహరిస్తున్న పార్టీలతో కూడిన జాతీయ సంఘటన ఇతర పార్టీల అభిప్రాయాన్ని అనుసరిస్తుందని ఆయన పునరుద్ఘాటించాడు.

జెక్‌లో వార్సారాజ్యాల సేనల ప్రవేశం నాటినుండి దేశముకోలేని జెక్ విదేశాంగ మంత్రి జరీమాజెక్ నేటికరుణం తిరిగి విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలోని తన క్వార్టర్సుకు చేరుకున్నాడు.

జోర్డాన్, ఇజ్రాయిల్ సైనికుల మధ్య సంఘర్షణ

(అమ్మాన్ (జోర్డాన్), సెప్టెంబర్ 8)

ఉత్తర జోర్డాన్ లోయప్రాంతంలో ఇజ్రాయిల్, జోర్డాన్ సైనికులకు జరిగిన 40నిమిషాల సంఘర్షణలో 5గురు ఇజ్రాయిల్ సైనికులు గాయపడ్డారని జోర్డాన్ మిలిటరి ప్రతినిధి ఒకరు తెలియ చేశారు.

జనసమార ధరలపై ప్రభుత్వ ఆంక్షలు

(న్యూఢిల్లీ, సెప్టెంబరు 7)

ఢిల్లీలో విపరీతంగా పెరుగుతున్న ముడి జనపనార, జనపనార వస్తువుల ధరలను అరికట్టేందుకు కొన్ని నిబంధనలను విధిస్తున్నట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ధరలు పెరుగుదలవలన జనపనార ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులకు నష్టం సంభవించకుండ తమకు ఈ నిబంధనలు విధించడం జరిగిందని ప్రభుత్వం తెలియచేసింది.

జనపనార మిల్లుల గరిష్ట కోటాపై ఆంక్షలు విధించవలసిందిగా ప్రభుత్వం జూట్ కమిషనర్‌ను కోరింది. జూట్, జూట్ వస్త్రాల ఆపోసిషన్‌లు చేసుకునే దిగుమతులను క్రమబద్ధం చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

పరిస్థితి ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి, ధరలను అరికట్టేందుకు అవసరమైతే మరికొన్ని ఆంక్షలు విధిస్తుందని నేడు ప్రభుత్వ ప్రకటన తెలియ చేసింది.

30 విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు

తీరని కోర్కెగానే ఉందని ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి విమర్శ

(హైదరాబాదు, సెప్టెంబరు 7)

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం నేడిక్కడ మాట్లాడుతూ ప్రాథమిక విద్యాలయాల్లో 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడుండాలన్న ముఖ్యమైన తమ సమస్య యింతవరకు పరిష్కరించ బడనే లేదని చెప్పారు.

1951 మే 1 వ తేదీకి పూర్వం కల్పించబడిన ఉద్యోగాలను రిట్రెంచ్ చెయ్యబడిన ప్రాథమిక ఉపాధ్యాయులనుండి, వారి సీనియారిటీ క్రమంలో భర్తీ చెయ్యాలని యీ మధ్యనే ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులు తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి యీ విషయాన్ని చెప్పారు.

తెలంగాణాలో ప్రాథమిక తరగతులు హైస్కూళ్ళతో జోడింపబడి ఉంటాయనీ, అటువంటి విద్యాలయాల్లో ఎనిమిదేసి ఉపాధ్యాయులు కూడా రిట్రెంచ్ చేయబడ్డారనీ, ఉపాధ్యాయులను తిరిగి తీసుకోవాలన్న ప్రస్తుత ప్రభుత్వాజ్ఞ ఆ ఉపాధ్యాయులను వర్తింప చేయబడలేదు, యీలోపాన్ని ప్రభుత్వం సరిదిద్దుకోగలుగుతుందని తాను నమ్ముతున్నానని శ్రీ రామబ్రహ్మం అన్నారు.

(బొంబాయి, సెప్టెంబరు 7)

కేరళరాష్ట్ర అభివృద్ధికొరకు సేకరించబడిన రు. 5 కోట్ల డబ్బును సేకరణ పూర్తి అయినట్లు నేడు రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

జెక్‌లో సోవియట్ చర్యలకు మార్క్సిస్టు పార్టీ సమర్థన

పొలిట్‌బ్యూరో తీర్మానం

(కలకత్తా, సెప్టెంబరు 7)

సోవియట్ యూనియన్ జెకోస్లోవేకియా నాయకులు అనుసరించిన 'రివిజనిస్టు' విధానమే సామ్రాజ్యవాదులు జెకోస్లోవేకియాలోని వారిపిఠాలెంట్లు, అక్కడి సత్యవర్తనను కూల్చివేసేందుకు అవకాశం కల్పించిందని మార్క్సిస్టుల మ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది. విస్తృత ప్రతిఘాత శక్తులను అణచివేసేందుకు సోవియట్ యూనియన్ సైనిక జోక్యం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో పేర్కొన్నది.

జెకోస్లోవేకియా సోషలిస్టు వ్యవస్థను కాపాడేందుకు సోవియట్ యూనియన్ ఈ అసాధారణ చర్య తీసుకోవలసి వచ్చిందని, తూర్పు యూరప్ పరిస్థితులపై రెండు రోజులపాటు చర్చించిన మార్క్సిస్టు పొలిట్‌బ్యూరో పేర్కొన్నది. అయితే సోవియట్ యూనియన్ తీసుకున్న ఈ చర్యలను ప్రజాస్వామ్య శక్తులలో కలిగిన తప్పుపాటు, సోషలిస్టు వ్యతిరేక శక్తులకు అవకాశం కల్పించింది.

ఢాకాలోనుండి, మార్క్సిస్టులెనినిస్టులు తిరోకాదుఇచ్చి, స్పష్టంగా సోవియట్ యూనియన్ తమ విధానం ఎలాగున్నదో కొన్ని దేశాల కమ్యూనిస్టు పార్టీలు జెకోస్లోవేకియా సోషలిస్టు వ్యవస్థను వదలి వేయడానికి ప్రయత్నించినట్లు సమర్థించుకుంటే తప్పులేక పోవడం వ్యతిరేకించడం ఎంత ఆశ్చర్యకరమైన విషయం కాదు, మార్క్సిస్టు వాస్తవికతను పోలిట్‌బ్యూరో ఎత్తికలను తెలియచేసిన ముఖ్యాంశంలో పేర్కొన్నది. విస్తృత ప్రతిఘాతక దర్శనం అవకాశాలు ఇచ్చి "జెకోస్లోవేకియా సంస్కరణలను" వారు బలపరుచుకోవడం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి కలిగిస్తుంది.

అమెరికా సామ్రాజ్యవాదులు విస్తృత ప్రతిఘాతక దర్శనం గురించి ఉదంతంలో పూర్తిగా విపరీతమైన, చైనా కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో పేర్కొనడం ఆశ్చర్యకరమైన విషయమని పొలిట్‌బ్యూరో పేర్కొన్నది.

గుంటూరులో 4 దుక్కుల వర్షం

(గుంటూరు, సెప్టెంబరు 7)

గుంటూరు పట్టణంలో గత సాయంత్రం నుండి నేటి ఉదయం 8 గంటలలోపు 4దుక్కులవర్షం కురిసింది. ఇది పెరవలి వాడు వరకు వున్నట్లు తెలియవచ్చింది.

ధాన్యం నిలవలకు నూతన పద్ధతులు

(న్యూఢిల్లీ, సెప్టెంబరు 8)

భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వర్తకులు ఆహార ధాన్యాలను నిలవచేయడానికి లోహనిర్మితమైన పరికరాలను ఉపయోగించేటట్లుగా కేంద్ర పభుత్వ ఆహార శాఖ ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది.

భారతదేశంలో ధాన్యంనిలవచేయడంలో లోపాలు వుండుటవల్ల సంవత్సరంలో 10 నుండి 15 శాతం నాశనమయిపోతూవుందని, ధాన్యం నిలవలో నూతన పద్ధతులు అవలంబించడంవల్ల ఈ నష్టాన్ని చాలా వరకు తగ్గించవచ్చునని ఆహారశాఖ ప్రకటించింది.

ఆహారశాఖ ఇంకా కల్పించిన విషయాలను తెలియపర్చింది.

ధాన్యంలో 70 శాతం రైతులు 30 శాతం వ్యాపారస్తులు నిల్వచేస్తూ వున్నారు.

ఈ సంవత్సరం పంజాబ్, హరియానా, పశ్చిమ యు.పి.రాష్ట్రాల్లో గోధుమ విపరీతంగా పండింది. కాని రైతాంగం గోధుమను నిల్వ చేసుకోడానికి తగినంత వసతులేక వ్యాపారస్తులకు విక్రయించుకోవలసి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖ రైతుల్ని వ్యాపారులు నిలవ చేయడానికి లోహంతో "బిన్స్" తయారు చేసింది. ప్రచారనిమిత్తం 21 బిన్సు పశ్చిమ యు.పి. రైతాంగానికి సప్లయి చేయబడ్డాయి.

రెండు టన్నుల ధాన్యం నిల్వచేయడానికి వీలైన లోహపెట్టె. ఒకటన్ను ధాన్యం నిలవచేయడానికి వీలైన స్టోర్స్ బిన్‌వాతావరణం ప్రయోగం గుంటూరుజిల్లా రాజధాని పనుచూస్తుంది

భారత్ ఎగుమతులు పెరుగుదల

(న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7)

భారతదేశం జూలై మాసంలో మొత్తం రు. 113.17 కోట్ల విలువగల వస్తువులను ఎగుమతి చేసింది. ఇంత పెద్దమొత్తంలో ఇంతవరకు ఎప్పుడు భారతదేశం ఎగుమతి చేయలేదు,ఇదేకాలంలో మొత్తంరు.103.84 కోట్ల రూపాయల విలువగల వస్తువులను భారతదేశం దిగుమతి చేసుకుంది.

1967 జూలై మాసంలో భారతదేశం రు. 102.06 కోట్ల విలువ గల వస్తువులను ఎగుమతి చేసింది. అదే కాలంలో రు 101 20 కోట్ల విలువగల వస్తువులను దిగుమతిచేసుకోవడం జరిగింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి జూలై మాసం వరకు భారత దేశం మొత్తం రు. 421.1 కోట్ల విలువగల వస్తువులను ఎగుమతి చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరం మొత్తం రు. 371.36 కోట్ల విలువగలవస్తువులను ఎగుమతిచేసింది. ఈసంవత్సరంలో దిగుమతులు రు. 834.27 కోట్లు,అయితే గతసంవత్సరం ఇదేకాలంలో రు. 695.91కోటు వుంది.

భీమవరంలో ఇరువురు స్వర్ణకారుల ఆత్మహత్య

(భీమవరం, సెప్టెంబరు 7)

ప్రేమయుద్ధ లక్ష్యాలు ఆత్మహత్యలు, అనుకోని అప్పులబాధ్యతలు అను ఇరువురు స్వర్ణకారులు ఆత్మక బాధలను భరించలేక నిన్నటిరోజున సాయంత్రం ఏకోదకపుగొంగ త్రాగి కళ్ళకానం ప్రక్కనే పడిపోయి పడి వున్నారు.

ఆదినారాయణ వయస్సు 30 సంవత్సరాలు. అప్పలదాయ్యుడు వయస్సు 55 సంవత్సరాలు.

(వి. వి.)

సమ్మెలు, ప్రదర్శనల ద్వారా ఆందోళనకై విజ్ఞప్తి: ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి

(నెల్లూరు, సెప్టెంబరు 8)

తిరుపతి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల విద్యార్థులు రెగ్యులేషన్ మార్పిడికి వ్యతిరేకంగా వారం రోజులుగా సమ్మె కొనసాగిస్తున్న విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం అలక్ష్యం వహిస్తున్నారనీ, దానికి నిరసనగా రాష్ట్రంలో పలు మిగతా రెండు విశ్వవిద్యాలయాల విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరిపి ఆందోళనను ఉధృతం చేయవలసిందిగా ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. వి. యస్. వర్మ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆయన యింకా యిలా తెలియజేశారు:

రెగ్యులేషన్ల మార్పిడిని వ్యతిరేకిస్తూ సమ్మె సాగిస్తున్న వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థుల తరపు విద్యార్థి ప్రతినిధులు వైస్‌ఛాన్సలర్‌తో జరిపిన సంప్రదింపులు విఫలం అయ్యాయి. వారంరోజులు గడుస్తుంటే యూనివర్సిటీ వ్యాప్తంగా సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం తగు చర్యలు పట్టనట్లు కాలయాపన చేస్తూంది. ఈ పరిస్థితుల్లో గత్యంతరం లేక సమ్మెను కొనసాగించవలసిన విద్యార్థి ప్రతినిధులు నిర్ణయించుకున్నారు. కాబట్టి రాష్ట్రంలో మిగిలిన రెండు విశ్వవిద్యాలయాల విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరిపి ఈ ఆందోళనను ఉధృతం చేయుమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యమంత్రికి తెలిగ్రాం

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు జరుపుతున్న ఆందోళనలో తక్షణం జోక్యం కల్పించుకుని సమస్యా పరిష్కారానికి పూనుకోవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. వి. యస్. వర్మ ఈ రోజు తంతిద్వారా విజ్ఞప్తి చేశారు.

బొంబాయిలో పాత్రికేయులచే స్వంత పత్రిక

(బొంబాయి, సెప్టెంబరు 7)

బొంబాయి నగరంలో పెరుగుతున్న పత్రికల డిమాండ్‌ను తట్టుకునేందుకు న్యాయంగానూ పత్రిక నొకటిని విస్తరించాలని నిన్నటిరోజున బొంబాయి పాత్రికేయుల సంఘ కార్యాలయంలో జరుగుతున్న సమావేశమొకటి యిచ్చ్ పాత్రికేయులు నిర్ణయించారు.

ఈ పత్రికకు మద్దతు నిస్తామని సదస్సులోని అనేక ప్రెస్ యూనియన్‌లు తెలియచేశాయి.

గత 48 రోజులనుండి జరుగుతున్న వృత్తిగా ఉద్యోగం సమ్మెకు తగినంత సహాయం చేస్తామని అనేకమంది కార్యులు తెలియచేస్తున్నారు.

మూడవరోజు ఆర్. టి. సి. సిబ్బంది నిరసన

విజయవాడలో

(విజయవాడ, సెప్టెంబరు 7)

ఆర్. టి. సి. వర్క్‌షాప్స్ సిబ్బంది తమ కోర్కెల సాధనకై నిరసన వ్రతం ప్రారంభించి నేటికి మూడు రోజులు గడిచినవి. నేడు నిరసన వ్రతంలో ప్రెస్ రిపోర్టింగ్‌పాల్గొన్నవారు శ్రీ ఏ. ఏ. హెచ్. సోమయ్య, కమిటీ మెంబరు శ్రీ సి హెచ్. సత్యనారాయణ, స్టోర్స్‌సంఘ శ్రీ వై వెంకటేశ్వర్లు వేదాలు. వీరుకూడా 9వ తేదీ సాయంత్రం వరకు నిరసన వ్రతం కొనసాగిస్తారు.

నేడు నిరసనవ్రతంను పరామర్శించుటకు వచ్చినవారిలో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీయుతులు బెల్లపు శ్రీనివాసు, పి. ఆంజనేయులు, ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బోళ్ళపల్లి సత్యనారాయణ, గుంటూరు జిల్లా యూనియన్ అగ్రనైజింగ్ కార్యదర్శి శ్రీ చేపనపల్లి వెంకటేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

నిరసనవ్రతాన్ని జరపడం గూర్చి స్టోర్స్ సిబ్బంది కోర్కెలను వెంటనే అమోదించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ లోకల్ అథారిటీ యూనియన్, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌లను కోరుచు ఏలూరు, గుడివాడ, నూజివీడు, తెనాలి డిపోల కార్మికులు తెలిగ్రాంలు పంపినట్లు తెలిసింది.

నేటి మధ్యాహ్నం జరిగిన స్టోర్సు కార్మికుల సమావేశంలో పసంగిస్తూ ఎ. ఏ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బోళ్ళపల్లి సత్యనారాయణ ప్రసంగించారు.

నేషనల్ హెరాల్డ్ తప్పుడు వార్తలు

కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి ఖండన

(న్యూఢిల్లీ, సెప్టెంబరు 7)

జెకోస్లోవేకియా సంక్షోభం ప్రారంభం నుండి ఢిల్లీ "నేషనల్ హెరాల్డ్" పత్రిక సోవియట్ వ్యతిరేక దుష్ప్రచారాన్ని ఆరంభించింది. కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ప్రారంభమైన నాటినుండి దర్శనవరిపై పూర్తిగా తప్పుత్రోవ పట్టించేటటువంటి, ద్వేషపూరిత వార్తలను రోజూ సమర్పిస్తున్నది. ఈ దర్శనం జరిపిస్తూ జాతీయ సమితి ఈ క్రింద తీర్మానాన్ని నేటి ఉదయం ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానం పూర్తి పాఠం ఇలా వుంది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి, కేంద్ర కార్యవర్గ ప్రస్తుత సమావేశాల సందర్భంలో గత కొంతకాలంగా ప్రెస్‌లో ప్రత్యేకించి నేషనల్ హెరాల్డ్ పత్రికలో కొన్ని వార్తలు కనిపిస్తున్నవి. ఆ వార్తలో తప్పుడు వీడు ఇలా అన్నారని ఆరోపిస్తూ వ్యక్తుల పేర్లు కూడా స్వేచ్ఛగా పేర్కొన బడ్డాయి.

అటువంటి వార్తలన్నీ పూర్తిగా అసత్యమైనవి. కల్పితాలు, ఉద్దేశ్య పూర్వకంగా ఆపాదించబడినవి. అవి బహిరంగంగా చెప్పాలని జాతీయ సమితి నిర్ణయిస్తున్నది. పాఠకులను పూర్తిగా తప్పుత్రోవ పట్టించే స్వభావాన్ని ఇవ్వడం, మా పార్టీని అప్రతిష్టపాలు చేయడం వారి ఏకైక ప్రయోజనంగా కనిపిస్తున్నది.

జాతీయసమితి సమ్మెల వ్యతిరేకతను తెలియచెప్పుచూ తప్పుడు అభిప్రాయాలను ప్రచురించడంలోని ఉద్దేశం వారికి విస్మరించి కలిగించడమూ హానిచేయడమే.

పార్టీ పత్రికలు, సాధారణ పత్రికలో పరిశీలకులు కలిగించదగినవి అనే వారిలో గందరగోళాన్ని విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకమైన ప్రెస్ తన శక్తి మేరకు ప్రయత్నించడం ఇది ప్రథమంకాదు. దుష్ట చింతనతో గూడిన ఇటువంటి ఆటలో సమయం తప్పుదోవ పట్టకూడదని హెచ్చరిస్తూ, పార్టీ అధికారికంగా ప్రకటించిన వార్తలపై ప్రచురించ వలసిందిగా వారికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రపతి చిత్తరంజన్ రాక

(విదంబరం, సెప్టెంబరు 7)

రెండు రోజులపాటు సందర్శనకై రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు ఉదయం యిక్కడకు చేరుకున్నారు.

రాష్ట్రపతి విద్యామంత్రి నెహరూ తన్నుతలై విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. సి. పి. చెట్టి. అధికారులు, ప్రొఫెసర్ల, రామదాసుతెట్టి రాష్ట్రపతికి స్వాగతం ఇచ్చారు.

విజయవాడలో నిరాహారదీక్ష సాగిస్తున్న ఆర్. టి. సి. కార్మికులు

మిజో జాతీయ సంఘటన నాయకుల లొంగుబాటు

(షిల్లాంగ్, సెప్టెంబరు 7)

నిషేధింపబడిన మిజో జాతీయ సంఘటన, నాయకులు నలుగురు ప్రభుత్వానికి లొంగిపోయినట్లుగా నేడిక్కడకు అందిన అధికార వార్తలవలన తెలుస్తుంది.

తూర్పు మిజోరాం ప్రాంతాలోగల కాపరిగా భద్రతాదళాలు మొత్తం నాలుగు నాయకులు లొంగిపోవడం, తిరుగుబాటు సమస్యలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న తాంగ్‌జాల రెడ్డియా అధికారి శ్రీ తారిమా, సూపర్న్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ తంగ్‌కాలాలు ప్రభుత్వానికి లొంగిపోయి వారిలో వున్నారు.

వైద్య సిబ్బంది బదలీలు రు. 2 కోట్లు

(హైదరాబాద్, సెప్టెంబరు 7)

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే సిబ్బంది లేనిపోక వైద్య సిబ్బంది గృహ నిర్మాణం నిమిత్తం రెండుకోట్ల రూపాయలు కేటాయించబడినవని రాష్ట్ర మెడికల్ సర్వీసు డైరెక్టరు తెలిపారు.

గతవారం కాల్పులకు ఇజ్రాయిలే కారణం

భద్రతాసంఘంలో అరబ్ ప్రతినిధి వెల్లడి

(బెరూత్ (న్యూయార్క్), సెప్టెంబరు 5)

గత వారం సూయజ్ ప్రాంతంలో జరిగిన కాల్పులకు ఇజ్రాయిలే కారణమని అరబ్ ప్రతినిధి నేటి బెరూత్ భద్రతాసంఘ సమావేశంలో తెలిపాడు.

గత నవంబరు 22 భద్రతాసంఘ తీర్మానాన్ని అరబ్ అమోదించిందనీ,అదుపు పర్యవేక్షణకి సిద్ధంగా ఉందనీ,అయితే ఇజ్రాయిల్ అందుకు తిరస్కరిస్తున్నదనీ ఆయన ప్రసంగిస్తూ తెలియపరిచాడు.

గతవారం సూయజ్ ప్రాంతంలో కాల్పులకు ఈజిప్టు కారణమని ఇజ్రాయిల్ గానిచిన ఆరోపణలకు అమెరికా బ్రిటన్లు సిద్ధపడుతున్నాయి.

ఇద్దరు సైనికులు ఈ సందర్భంగా మరణించారని ఇజ్రాయిల్ ప్రతినిధి తెలిపాడు, అయితే మరణించిన వారెంతమందో తెలియదని ఆ ప్రదేశం ఉన్నటికే హానికరం గానిచారని ఇజ్రాయిల్ వర్గాలు తెలియపరిచాయనీ ఐక్యరాజ్యసమితి తెలియపరిచాడు.

అనంతరం పరిస్థితిపై తర్వాత భద్రతా సంఘం సాయంత్రానికి వాయిదా పడింది. మరి ఎప్పుడు సమావేశం కూడాలో ఇంకా నిర్ణయించబడలేదు.

కేంద్ర ప్రభుత్వంపై స్వార్థపరుల ఒత్తిడి

కాన్పూర్ సభలో ప్రధాని ఒప్పుకోలు

(కాన్పూర్, సెప్టెంబరు 7)

దేశంలోని స్వార్థపరవర్గాలనుండి, విదేశ శక్తులనుండి తన ప్రభుత్వంపైకి "ఒత్తిళ్ళు" వస్తున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ చెప్పారు. వాటిని ప్రతిఘటించేందుకు కృతనిశ్చయాన్ని ఆమె పునరుద్ఘాటించారు.

విదేశీ వత్తిళ్ళు కూడా భారతదేశంలోని శక్తుల ద్వారానే ప్రయోగింపబడుతున్నాయని చెప్పారు. ఇక్కడ తిలక్ హాలులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ఒత్తిడి దేశానికి కొత్త కాదు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ మరణించిన తరువాత రోజులనుండి వున్నదేనని ప్రధాని శ్రీమతి గాంధీ చెప్పారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని పటిష్టపరచేందుకు గెలుచుకున్న కొద్ది దశాబ్దాల స్వార్థపరవర్గాలు దాన్ని కలిగించాయన్నారు. అందువల్ల ప్రభుత్వ విధానాలను మార్చుచేందుకు ఒత్తిడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

విదేశాంగ విధానంలో ఏదో ఒక అగ్రరాజ్యకూటమిలో చేరాలని కొందరు ఒత్తిడి తెస్తున్నారనీ తరచు రెండు పడవలపై ఒత్తిడి వస్తుందనీ అన్నారు.

విదేశవత్తిడిదారదేశానికి ప్రత్యేకంగా వున్నది కాదనీ, ఆహార సహాయం కొరకు ఇతర దేశాలపై ఆధారపడిన దేశాలన్నీ అందుకు గురౌతాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో అసమైక్య దాడిచేసేందుకు జరిగిన "సిండికేట్" పుట్టుపనలన్నీ వివరించారు. అవి పత్రికలకు సూత్రమే.

ఏ రాజకీయ పార్టీలోనైనా మూలతత్వం వుండుతుందనీ, అయితే అది స్థాపనాత్మకంగా వుండేటట్లు చేసేవి కాకుండా కాంగ్రెస్ పార్టీ జాగ్రత్త తీసుకోవాలన్నారు.

జెకోస్లోవేకియా పరిణామాలపట్ల భారతదేశ వైఖరిని గురించి వివరిస్తూ, "ఆ సమస్యపై కాంగ్రెస్‌పార్టీలోని వారితోనూ ప్రజల అభిప్రాయాలను నేను అర్థం చేసుకోగలను. అయితే జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ఏ విధానం పరిస్థితిలో నిశ్చయించుకోవలసింది నేను, కొందరు ఇష్టపడుటలేదు నేను నేను ఆ విధానాన్ని రుద్దుచేయనుంటే నాయకత్వానికి రాజీనామా పూడే సాహసాన్ను కూడా విధానపరంగా వుంటుందా" అని ఆమె చెప్పారు.

కంపెనీల విరాళాలు

రాజకీయ ప్రయోజనాలకు కంపెనీల విరాళాలపైనున్న నిషేధాజ్ఞ ప్రాయిని ప్రస్తావిస్తూ ఏ రాజకీయపార్టీకి ఏకంపెనీ పెద్దమొత్తాల్లో విరాళాలు ఇవ్వలేదని తెలియచేస్తూ ఉజ్జాయి చేయాన్నారు. స్వల్ప మొత్తాలు పార్టీ లక్ష్యాలను మార్చలేవు.

అధిక వ్యయంతో కూడిన వ్యవహారంగా అయిన ఎన్నికల వ్యయాన్ని తగ్గించాలన్నారు.

తమకేమీ కావలసినదా ఒక్క కాంగ్రెస్ పార్టీకే విరాళాలిస్తే తమ పనులు సక్రమంగా సాగనివ్వమని పారిశ్రామిక వేత్తలను కోందరు బెదిరించినట్లు తమకు నేటి ఉదయం సాయంత్రం కొందరు చెప్పారని శ్రీమతి గాంధీ చెప్పారు. ఆ ప్రతిపక్ష ప్రయోజకవర్గాలు అన్నారు.

ఏ పార్టీలోనో కాంగ్రెస్ పార్టీ స్థాపించబడినదో అదే కొరకు నిలబడవలసిందిగా తమ కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలపై తీక్ష్ణ విమర్శ

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలవలన జరిగిన నష్టం అపారమని, దానిని తొలంగించేందుకు పశ్చిమ ప్రభుత్వాలకు కొంతకాలం పడుతుందన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు వాటి అంతరంగిక విభేదాలవలనే కూలిపోయాయని, వాటిని కూల్చివేయడంలో కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు.

ప్రజలకు హితవు

రానున్న మధ్యంతర ఎన్నికలలో సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అటువంటి ప్రభుత్వం లేకుండుటవలన రాష్ట్రంలో అనేక సమస్యలు అరిష్టస్థితంగా వున్నాయన్నారు.

కాన్పూర్ మున్సిపల్‌కార్పొరేషన్ చేసిన సన్మానోత్సవంలో ప్రసంగిస్తూ పట్టణాలను ప్రణాళికాబద్ధ అభివృద్ధి అవసరమన్నారు.

ప్రజలకు పౌర సౌకర్యాలన్నీ కలిగించాలన్నారు.

అంతకు ముందు మేయర్ భగవతి ప్రసాద్ తివారీ స్వాగతం చెప్పారు.

ప్రపంచ వేశాలకు ఇరాన్ ప్రధాని విజ్ఞప్తి

ఇరాన్ గ్రామాల పునర్నిర్మాణానికై

(టెహరాన్ (ఇరాన్), సెప్టెంబరు 7)

గత కనీవినీ లేనంతగా భయానకంగా సంభవించిన భూకంపాలకు గురైన నాశనమైన ఇరాన్‌లోని 30 గ్రామాలను పునర్నిర్మించేందుకు గాను ప్రపంచ దేశాలు సహాయం చేసేందుకు ముందుకు రావాలని ఇరాన్ ప్రధాని అమీర్ అబ్బాస్ హోవేదా విజ్ఞప్తి చేశారు.

ఒక్కొక్క దేశంగాని లేక కొన్ని దేశాలు గాని కలసి ఇరాన్‌లోని ఒక్కొక్క లేక కొన్ని గ్రామాలను పునర్నిర్మించవలసిందిగా పునర్నిర్మించవలసిందని ఆయన ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఇరాన్ ప్రభుత్వం నిర్మాణయోగ్యమైన 8 వేల మందికి తాత్కాలికంగా పెద్ద పెద్ద నివాస పడుగాయాలను కల్పిస్తున్నదనీ, క్రొత్త గ్రామాలు ఏర్పడ్డాక ఈ గృహాలు ఆహారధాన్యాలను నిలవచేసేందుకు వినియోగించవచ్చునని ఆయన తెలిపారు.

ఈ భూకంపం మూలంగా 500 మంది బాలబాలికలు అనాథలయ్యారని అధికారి సమాచారం తెలిపింది.

గుంటూరుజిల్లాలోని 7 తాలూకాల్లో దుర్భిక్షం

—జిల్లా కలెక్టర్ ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

(గుంటూరు, సెప్టెంబరు 7)

గుంటూరు జిల్లాలోని రేపల్లె, తెనాలి తాలూకాలు మినహా మిగతా 7 తాలూకాలను తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, సహాయ కార్యక్రమాలకు కనీసం రు. 3 కోట్లు అవసరమని జిల్లా కలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం నేడిక్కడి జిల్లాలోని కానన సత్యాల, పంచాయితీ సమితి అధ్యక్షులసంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

తక్కావీ రుణాలు మంజూరుకు రు. 50 లక్షలు అవసరమన్నారు. వీటి పదుపాయం లేని ప్రాంతాల్లో గొర్రెపనాలు త్రవ్వకానికి రు. 30 నుండి 40 లక్షలు వరకు కావలసి వుంటుందని, కాళ్ళత కడుపునింపారణ కృషిలో భాగంగా వెనుకబడిన ప్రాంతాల్లో కోర్టు. నిర్మాణానికి కోటి రూపాయలు అవసరమని చెప్పారు.

నాగార్జున సాగర్ 10, 11, బ్లాకుల్లో కాల్వలు త్రవ్వకానికి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఎరుపూరు ప్రాంతాలకు కాళ్ళత నీరు పదుపాయాలను కలగజేసే కార్యక్రమాన్ని చేపట్టవలసి వుందని కలెక్టర్ వివరించారు.

చౌక డిపోలద్వారా నియ్యం, తదితర పదార్థాలను కంట్రోలు ధరలకు అందజేసే దానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, అ

రేడియో

మంగళవారం సెప్టెంబరు 10
శక 1890 భాద్రపద 19

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం: ప్రసార విశేషాలు: 6.10 భక్తి రంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 పాలం పనులు: 7.00 తె. వా: 7.15 కె. సీతారామయ్య: 7.45 వంగీతశిక్షణ(జానపదులకు): 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాల అకు: 12.05 ప్రసారసమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి - శ్రీల కార్యక్రమం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 చిత్ర తరంగిణి. 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 హిం. వా: 6.15 పురాణ కాలక్షేపం: 6.30 కబ్బాలు: 7.00 తె. వా: 7.15 పంటపిట్టలు. 7.45 రేడియో వార్తావాహిని: 8.00 లలిత సంగీతం: 8.15 ఆంగ్లం: 8.30 ఢిల్లీ రిలే: 8.40 ప్రాదేశిక సంగీతం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 హరికథ - ప్రయాగ నరసింహశాస్త్రి: 10.30 అం. వా: 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్ళు)

ఉదయం: 6.30 వందేమాతరం. సుమంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 విజయవాడిలో: 7.45 సంకీర్తనం: 7.55 సూక్తిముక్తావళి: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాద్యగోష్ఠి - విలయ విద్వాంసులు: 9.00 వాతావరణ సూచన - ప్రసారం సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి: 1.30 అం. వా: 1.40 చిత్ర సీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 హిం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం హైదరాబాద్ వడపలు మరియు 6.20 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 రెడియో నాటకం: 7.30 చిత్రసీమ: 7.45 రేడియో వార్తావాహిని: 8.00 ఉమర్ కోయం వాండు: 8.30 ఎమ్. సత్యనారాయణ బాబు: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 హరికథ - ప్రయాగ నరసింహశాస్త్రి: 10.30 అం. వా: 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

ఆఫ్రికాకు సామ్రాజ్యవాదుల ప్రమాదం

బౌమిదిన్ హెచ్చరిక

అల్జీర్స్, సెప్టెంబరు 8

ఆఫ్రికా ఐక్యతాసంస్థ ఐక్యతను నిచ్చిన్నం గావించేందుకు సామ్రాజ్యవాద, వలసవాద దుష్టశక్తులు పథకం వేస్తున్నాయని అల్జీరియా అధ్యక్షుడు హోవారీబౌమిదిన్ హెచ్చరించాడు.

ఆఫ్రికా ఐక్యతా సంస్థ 11 వ సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఆయన పైవిధంగా తెలిపాడు.

"వలస వాదం నాశనం చేసినవన్నీ పునః నిర్మించుకునేందుకు కృషి చేస్తున్న ఈ సమయంలో మన భూమికి వ్యతిరేకంగా దుష్ట జరుగుతున్నది. మన ఖండంలో సామ్రాజ్యవాదుల జోక్యం హెచ్చవుతోంది. దుష్ట శక్తులు మన ఐక్యతనూ నాశనం చేసి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మన సంపదను తిరిగి పొందేందుకు కుట్రలు నాగిస్తున్నారు" అని బౌమిదిన్ హెచ్చరించాడు.

కవివారములు మాత్రము

సాయం 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్ళు)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ. (1060 కిలోసై.)

మధ్యాహ్నం: 2.00 లాల్‌గిరికి తరలింపు. 2.10 మ. వా: 2.20 లాల్‌గిరికి తరలింపు. 2.30 శ్రీల కార్యక్రమం (హిందీ): 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 7.30 జి. ఎమ్. దొయింగో వయోలిన్: 8.00 మాటి కార్యక్రమం: 8.30 ధ. రిలే: 8.40 జి. ఎమ్ దొయింగో వయోలిన్: 9.00 చిత్రగీతి పే: 9.15 జి. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలోసై.)

ఉదయం: 6.57 వందేమాతరం. సుంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీత సుధ: 7.30 పిక్కిల్ కుంజాలీ: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 వార్తాల్ సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

411.3 మీ. (1420 కిలోసై)

సాయం 5.30 నుండి 6.05 వరకు

60.96 మీటర్ల పై మాత్రమే

సాయంత్రము: 5.30 వార్తాత్మసంగీతం 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ కార్యక్రమం 6.30 ప్రత్యేక సమావేశం. 7.00 తె. వా: 7.15 సంగీత సుధ: 7.30 చిత్రగీతం: 8.00 గుమాస్తా మూర్ రాజగోపాల్: 8.30 ఆంగ్లం 8.40 విరామసంగీతం: 8.45 రూపకం (క్రమశిక్షణ): 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 వాద్య సంగీతం 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

క్రీడారంగం

ఒలింపిక్ అర్హత స్థాయిని అందుకోలేని భారత ఎథ్లెటిక్స్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

మెక్సికో ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత ఏథెలెట్స్ ఎన్నిక కోసం నిన్న ఇక్కడ ప్రారంభమైన రెండు రోజుల ఇంటర్‌స్టేట్స్‌లో నిన్న ఏ క్రీడాకారుడూ కూడా ప్రసంద స్థాయిలో 10 వ స్థానాన్ని అందుకో లేకపోయాడు.

ఒలింపిక్స్‌లో పాల్గొనటానికి ప్రసంద స్థాయిలో 10 వ స్థానాన్ని అందుకోగలిగి వుండాలి.

హేమంత్‌రోలో ప్రవీణ్‌కుమార్ మాత్రం నిన్న మూడవ జాతీయ రికార్డును నెల్లాడు.

65.83 మీటర్ల దూరం విసిరి లోగడ జాతీయ నెలకొల్పిన జాతీయ రికార్డును 1.52 మీటర్లలో అధిగమించాడు. అయితే ఒలింపిక్స్‌లో పాల్గొనే అర్హత సంపాదించుకోవాలంటే అతను 67.80 మీటర్ల దూరం విసరగలగాలి.

హైజంప్‌లో జాతీయ ప్రమాణాన్ని నెలకొల్పిన భీమ్‌సింగ్‌కూడా నిన్న కొంత నిరాశను కలిగించాడు. అతను 2.05 మీటర్లు మాత్రమే ఎగరగలిగాడు. ప్రస్తుత జాతీయ రికార్డు 2.08 మీటర్లు మాత్రమే జాతీయ రికార్డు 2.07 మీటర్లు నెలకొల్పబోయి అతను విఫలమయ్యాడు.

నైరోబీ XI పై భారత హాకీ జట్టు గెలుపు

నైరోబీ, సెప్టెంబరు 8

నిన్న ఉగాండాలోని నైరోబీలో జరిగిన భారత ఒలింపిక్ హాకీ జట్టు తన మొదటి పోటీలో నైరోబీ X జట్టును 2-0 గోలలతో ఓడించింది.

భారతజట్టు తిరిగి రెండు వారాలపాటు పర్యటన జరుపుతుంది. 5 టెస్ట్ పోటీలలో పాల్గొంటుంది.

నిన్నటి పోటీ ఆట విరామ సమయానికి రెండు జట్టు 1-0 గోలలతో ఆధిక్యతలో వుంది.

బ్యూనోపై కింగ్ గెలుపు

వారెంహామ్, (న్యూయార్క్) సెప్టెంబరు 8

ఇక్కడ జరుగుతున్న అమెరికా ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న అమెరికాకు చెందిన మిసెస్ జీన్‌కింగ్, బ్రెజిల్‌కు చెందిన మరియా బ్యూనోను 3.6, 6.4, 6.2 పెట్లలో ఓడించింది.

డేవిస్ కప్పు పోటీకి భారత జట్టు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

రూమ్ మండల డేవిస్ కప్ పోటీలలో పాల్గొనేందుకు భారత టెన్నిస్ జట్టు ఈనెల 11 న కలకత్తాలో బయలుదేరుతుంది.

భారత టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి అర్. కె. అన్నా నిన్న ఇక్కడ ఈ విషయాన్ని వెల్లడించాడు.

సోవియట్ క్రీడాకారిణి ప్రతిభ

మాస్కో, సెప్టెంబరు 7

స్త్రీల 100 మీటర్ల పరుగులో ప్రసంద ప్రమాణాన్ని బరోపా జూనియర్ ఛాంపియన్ యాడ్మిలా రుసకోవా అధిగమించిందని 'టాస్' ప్రకటించింది.

ఈమె ఈ దూరాన్ని 11.07 సెకండ్లలో పరిగెత్తింది.

భారత హాకీజట్టు ఉగాండా పర్యటన పూర్తి

కంపాలా, సెప్టెంబరు 8

పర్యటిస్తున్న భారత ఒలింపిక్ హాకీజట్టు మొన్న రాత్రి ఉగాండా జట్టును 4.0 గోలలతో ఓడించి తన పర్యటనను ముగించింది.

ఉగాండా జట్టుతో ఆడిన 6 పోటీలలోనూ భారత జట్టు గెలుపొందింది.

పోటీ మొదటి నుండి ఉద్వేగంగా సాగింది. మొదటి నుండి భారత ఆధిక్యతే వెలిగిస్తూ వుంది. ఉగాండా గోల్ కీపర్ సమయస్ఫూర్తి భారతక్యంతో కొన్ని గోలులను అడ్డగించాడు.

అఖిల భారత వ్యవసాయ కార్మిక మహాసభ

మోగా (పంజాబ్)లో సెప్టెంబర్ 27-29

చండీగఢ్, సెప్టెంబరు 7

ఈ నెల చివర 27,28,29 తేదీలలో జరుపు నిర్ణయించిన అఖిల భారత వ్యవసాయ కార్మిక సభను మహాసభకు పంజాబ్ రాష్ట్రంలోని మోగాలో చురుకుగా సన్నాహాలు జరుగుతున్నవి.

లోగడ 1954 లో అఖిలభారత రైతు మహాసభ జరిగిందిక్కడా మా పట్టణంలోనే. రైతు - వ్యవసాయ కార్మికోద్యమాలకు బలమైన తమ కేంద్రం! యీవారి వ్యవసాయ కార్మికోద్యమ సంస్థానవ మహాసభ జరగనున్నదనగా యిక్కడి కార్యకర్తలెంతో ఆనందిస్తున్నారు. ఎంతో ఉత్సాహపడుతున్నారు కూడా.

పంజాబ్ దేశాభిమాని మజ్దూర్ సభ (గ్రామీణ కార్మికసభ వ్యవసాయ కార్మికసంఘం) అధ్యక్ష కార్యదర్శులు ఉమరుద్దీన్ సింగ్ భారతా, యువనాయకులు యూనియన్ మోగా గ్రామీణ నియోజకవర్గంనుండి రాష్ట్రశాసన సభకు ఎన్నికైనారు.

ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్ర, కర్ణాటకాల రాష్ట్రాల్లో యిప్పటికే వ్యవసాయ కార్మిక సంఘాలు ఏర్పడి ఉద్యమ నిర్వహణ జరుపుతున్నవి. అయితే యిప్పటివరకూ యీ ఉద్యమానికి అఖిలభారత స్థాయిలో కేంద్ర సమన్వయ నిర్మాణం జరగలేదు.

వచ్చే మోగా మహాసభలో యీ పని తలపెట్టబడింది. దీనివల్ల దేశవ్యాపకంగా వ్యవసాయ కార్మికోద్యమానికి ఒక కేంద్రీకృత రూపం, నుంచి వూపు లభించగలవు.

దేశం నలుమూలలనుండి సుమారు 600 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరవుతున్నారు. మహాసభ్య శ్రీ మజ్దూర్ సభ (వ్యవసాయ కార్మిక సంఘం) అధ్యక్షుడు శ్రీ అరగ్ ధారి మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ఏ. ఐ. టి. యు. సి. అఖిలభారత కిసాన్ సభ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల నాయకులు సౌహార్ద ప్రతినిధులుగా వచ్చి మహాసభకు సందేశాలిచ్చి స్వాగతించడానికి ఆహ్వానించడం జరిగింది. వ్యవసాయ, ఆదివాసీ కార్మికులు, రైతుసంఘాల (ప్రసంద కార్మిక సమాఖ్య అనుబంధ సంస్థ) ప్రతినిధి వర్గానికి కూడా ఆహ్వానం పంపబడింది.

ఆహ్వాన సంఘం

48 మంది సభ్యులతో ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటై మహాసభకు విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నది. రాష్ట్రశేత మజ్దూర్ సభ కార్యవర్గ సభ్యులంతా యీ ఆహ్వాన సంఘంలో వున్నారు. శ్రీ భగవాన్ సింగ్ ఆహ్వాన అధ్యక్షులుగా, శ్రీ దుల్దూజాన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

మహాసభకు అన్నివిధాలా ఆకర్షణగా నిలవడంతోపాటు వ్యవసాయ కార్మిక వర్గానికి విస్తృతి చేస్తూ మహాసభ పేరాడు.

విరాళాల సేకరణ

మహాసభ నిర్వహణకు రు. 15,000 విరాళాలు సేకరించాలని ఆహ్వాన సంఘం నిర్ణయించి అందుకు ఉపక్రమించింది.

వ్యవసాయ కార్మికుల సుందేశాలు యితర అన్ని రంగాలు ప్రజల నుండి కూడా వస్తువుల రూపంలో, డబ్బు రూపంలో విరాళాలు సేకరిస్తున్నారు. రాష్ట్రం నలుమూలలనుంచీ గోధుమ పంపిణీ, యితర వంట వంటరాలు అందజేస్తామని అప్పుడే ఆహ్వాన సంఘానికి సమాచారాలు చేరాయి.

కార్యక్రమాలను చేపట్టడం — యిపి పీరి యితర కోర్కెలు.

సమూలమైన భూసంస్కరణలు అమలు జరిగినప్పుడు మాత్రమే యీ కోర్కెలలో హెచ్చుభాగం నెరవేరడం సాధ్యపడుతుందనేది స్పష్టమే.

వ్యవసాయ కార్మికులు ఒక్కరు మాత్రమే గాదు, అర్ధరుయితర సంస్థలు. పార్టీలు అన్నీ కూడా దేశంలో సమూలమైన వ్యవసాయ సంస్కరణలు అవసరమని నొక్కి వక్కాణిస్తున్నవి. దేశ పురోభివృద్ధికి యిది తప్పనిసరి అని తెలియజేస్తున్నవి.

మోగా మహాసభ ఈ సమస్యలన్నింటిని సాకల్యంగా చర్చించి, తగు తీర్మానాలు గావించి ఉద్యమానికి మార్గదర్శకత్వం గావిస్తుంది.

మహాసభ కార్యక్రమం

మహాసభ సెప్టెంబర్ 27 వ తేదీనుండి ప్రారంభమవుతుంది. ఆరోజు ఆహ్వాన సంఘపక్షాన స్వాగతోపన్యాసం, సౌహార్ద ప్రతినిధుల సందేశాలు వుంటాయి.

28 వ తేదీన వ్యవసాయ కార్మికులకు సంబంధించిన వివిధ సమస్యల గురించిన తీర్మానాలు వుంటాయి. వాటిపై దేశం నలుమూలలనుండి వచ్చిన ప్రతినిధులు వరుసగా తమ అనుభవాలను తెలియజేయవలసి వుంటాయి.

29 వ తేదీన మహాసభ అఖిలభారత కిసాన్ సభ (కిసాన్ సభ కార్యదర్శి శ్రీ అర్. కె. అన్నా ఈ సభను ప్రారంభిస్తారు. తరువాత ఎన్నికలు వుంటాయి.

మహాసభ అనంతరం ప్రదర్శన బహిరంగసభ వుంటాయి. సభలో ప్రముఖులు, సోవియట్ యూనియన్ నాయకులు పాల్గొంటారు. వ్యవసాయ కార్మికుల జీవిత స్థితిగతులను చిత్రించే, చైతన్యవంతమైన ప్రదర్శన ఏర్పాటు చేయబడతాయి.

(న్యూఎజ్ సెప్టెంబరు ఒకటి)

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రభుత్వ రంగం వైఫల్యం

కేంద్ర పరిశ్రమల మంత్రి విచారం:

దీని నివారణకు చర్యలు తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో తరచుగా ముందుగా వేసుకున్న ఉత్పత్తి అంచనాలు సాధింపబడడం లేదనీ, అంతేకాకుండా ఉద్యోగుల్లో మామూలు అంతకు ముందున్న ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో వైఫల్యం కావడానికి గల కారణాలను పరిశీలించడానికి లక్ష్యాలను తగ్గించడం జరుగుతోందనీ నేడిక్కడ ప్రారంభమైన 18 ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రతినిధులు, రక్షణ, ఆర్థిక, మరియు రవాణాల ప్రతినిధుల సమావేశంలో కేంద్ర పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ వజీరుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పర్యవేక్షణ లోపాలు, మెకానికల్ ఎంజినీరింగ్ విభాగానికి చెందిన సిబ్బందితోపాటు ఉత్పత్తి లక్ష్యం సాధనలో వైఫల్యానికి ఏ వ్యక్తిపైనైనా పరోక్షంగా బాధ్యత వుంటే తీవ్రమైన శిక్షాదర్యలు తీసుకోవాలని శ్రీ వజీరుద్దీన్ అలీ అహ్మద్ సూచించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలు ఉత్పత్తి కేంద్రాలను పెంచడం, ఎగుమతులను పెంచుకోవడం, కార్మిక సంక్షేమాలు, కార్మికులకు వసతి, ఉద్యోగకల్యాణ కల్పన మొదలైన విషయాలను యీ సమావేశం చర్చించబోతోంది.

ఒకే పరిశ్రమలో వేర్వేరు కార్మికసంఘాలుండడం, ఒకదానికి మరొకదానికి మధ్య ఒకదానిలోని ఒక ముఖ్యమైన మరొకదానికి మధ్య పోటీ ఉండడం మూలంగా పాలా యిబ్బందులు కలుగుతున్నాయని శ్రీ అహ్మద్ అన్నాడు. యాజమాన్యంతో వ్యవహరించేందుకుగాను పోటీ సంఘాలన్నీ కలసికట్టుగా రెండేండ్లపాటు ఒకే సంఘంగా ఏర్పడే అవకాశాలను పరిశీలించాలనీ, ఇలా చేసినట్లయితే కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సంబంధాలలో నున్న తగ్గుతుందనికూడా శ్రీ అహ్మద్ చెప్పాడు.

ఉత్పత్తిని పెంచడం, వీటి భాగాలను ముడి సరుకులను బయటలో పోటీ ధరలను సమకూర్చుకోవడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ధరల నిర్ణయంపైనే విషయాన్ని కూడా సమావేశం పరిశీలించాలని కూడా శ్రీ అహ్మద్ అన్నాడు.

ప్రభుత్వరంగ పరిశ్రమలయాజమాన్యాలు కార్మికులతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రులతోనూ, రాష్ట్ర ఎథుత్వాలతోనూ సన్నిహిత సంబంధాలు కలిగియుండాలి.

హెచ్. యం. టి.

హిందూస్థాన్ మెషీన్ టూల్స్ (హెచ్. యం. టి.) కర్మాగారం యీ సంవత్సరం తాను కోటిరూపాయల విలువైన యంత్రాలను ఎగుమతి చేస్తానని, రాబోయే మూడు సంవత్సరాలలో దాన్ని ఐదుకోట్ల రూపాయలకు పెంచుతానని ప్రకటించింది.

హెచ్. యం. టి. బెంగుళూరు విభాగంలో గత సంవత్సరం తయారైన 3 లక్షల గడియారాలకు ప్రతిగా యీ సంవత్సరంలోపల అరవై వేల గడియారాలు తయారవుతాయి.

త్వరలో కాశ్మీర్‌లో నెలకొల్పబోయే రెండవ హెచ్. యం. టి. కర్మాగారం ఏటా 3 లక్షల గడియారాలు తయారు చేస్తుంది. రాబోయే రెండు మూడేళ్ళలో హెచ్. యం. టి. ఏటా మొత్తం ఎనిమిదిన్నర లక్షల గడియారాలను తయారు చేస్తుంది.

భారత్ ఎలక్ట్రికల్స్

ఈ సంస్థ తయారుచేసిన విద్యుత్ పరికరాలు త్వరలో పరిశ్రమలకు సరఫరాచేసే బాయిలర్లను, హైదరాబాద్ విభాగం ఉక్కు మిశ్రమాలను కావలసిన ఉద్యోగస్థులను, ఉద్యోగులను, సంబంధిత మిత్రులకు కావలసిన ఉద్యోగాలను తయారు చేస్తుందని ప్రకటించబడింది.

శ్రీ వజీరుద్దీన్ అలీ అహ్మద్ ప్రభుత్వ రంగం పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి అనేక అవకాశాలున్నాయనీ, హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్, మైనింగ్ అండ్ ఎలైడ్ మెషినరీ కార్పొరేషన్, ఆప్తాల్మిక్ (కంటి అద్దాల) గ్లాస్ ప్రాజెక్టులలో ఉత్పత్తి శీఘ్రతరం చెయ్యాలని శ్రీ అహ్మద్ సూచించారు.

ఇంతవరకు యీ పరిశ్రమల్లో ఉపయోగంలోకి రాని ఉత్పత్తి వస్తువులన్నింటిని ఉపయోగంలోకి తీసుకువచ్చి, ఉత్పత్తిని పెంచి, తద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించాలని కూడా శ్రీ అహ్మద్ పలువురు యిచ్చారు.

దేశంలోనే తయారయ్యే వస్తువులను ఏదేశాలనుండి దిగుమతి చేసుకోవడాన్ని ప్రభుత్వం నిషేధించేందుకు దర్యాప్తు తీసుకొంటుంది. అయితే అలా దిగుమతి అయే వస్తువుల దరలకన్న అదే రకాల వస్తువులు అధికంగా ఉండకుండా చూచుకోవలసిన పని. ముఖ్యంగా అధికోత్పత్తిపై దృష్టి కేంద్రీకరించాలనూ శ్రీ వజీరుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

ఆర్. టి. సి. సిబ్బందిచే జనరల్ మేనేజర్‌కు మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబరు 7

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషను కార్మికులు నిన్న చిక్కడపల్లిలో ఉన్న గిరిపురగా బయల్దేరి ఎం. సి. యస్. ఆర్. టి. సి. జనరల్ మేనేజరుకు కలుసుకొని, వేతన నిర్ణయానికి సంబంధించిన సూచనలను అందజేయవలసిందిగా కోరారు. తమ యితర కోర్కెలను తెలియజేసే ఒక మెమొరాండమును కూడా వారు జనరల్ మేనేజరుకు సమర్పించారు.

హర్యానా కాంగ్రెసు నాయకత్వ మార్పులు జరగబోవు

హోంమంత్రి చావన్ ప్రకటన

ఉండీపుర్, సెప్టెంబరు 8

హర్యానా రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వంలో ఎటువంటి మార్పులు చేయడం జరుగదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్. నేడు రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తలకు తెలియజేశారు.

రాష్ట్రపార్టీ అధ్యక్షుడు ఎంపికను, కేంద్ర నాయకులు ఎవరూ ప్రయత్నించరనీ హామీని తాను ఇస్తానని, జనవరిలో జరగవలసిన సమావేశంలో ఎవరిని శ్రీ చావన్ తెలియజేయలేదు.

ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకులు పరస్పర విమర్శలు చేసుకోవడాన్ని, ప్రభుత్వాన్ని విమర్శించేందుకు దర్యాప్తు తీసుకొంటుంది. అయితే అలా దిగుమతి అయే వస్తువుల దరలకన్న అదే రకాల వస్తువులు అధికంగా ఉండకుండా చూచుకోవలసిన పని. ముఖ్యంగా అధికోత్పత్తిపై దృష్టి కేంద్రీకరించాలనూ శ్రీ వజీరుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

ఐరోపాలో లక్షలాది అమెరికా సైన్యం

తగ్గించే ప్రసక్తి లేదని క్లార్క్ క్లిఫర్డ్

వాషింగ్టన్, సెప్టెంబరు 8

ఐరోపాలోని అమెరికా సైన్యాలను ఏ మాత్రం తగ్గించటానికైనా తాను వ్యతిరేకిస్తానని అమెరికా రక్షణ మంత్రి క్లార్క్ క్లిఫర్డ్ నేడు ఖండితంగా చెప్పారు.

ఐరోపాలో 3 లక్షల మంది అమెరికా సైన్యం పోషించడం అనేది అమెరికా ప్రజలకు హెచ్చు ఖర్చే అయినప్పటికీ అది అవసరమన్నారాయన.

ఇటీవల జెక్ పరిణామాలనుద్దేశించి; పోలండ్‌తో సంప్రదించి బలాన్ని పరిమితం కోరాలన్నాడు. ఏయిర్ఫోర్స్‌లో విమానాలు పాడిస్తున్నామనీ గత సంవత్సరంకన్న అక్కడ అమెరికా సైన్యస్థితి మెరుగుపరచినట్లు పేర్కొంటున్నాడు.

గడచిన రోజు మంది అమెరికా పైలటు ఏయిర్ఫోర్స్ యూనిట్లలో చురుకుగా పనిచేస్తున్నారు.

EDUCATIONAL

Account Test, Andhra pradesh for Executive Officers, Subordinate officers, Parts; I,II, P.W.D, Headmasters & Deputy Inspectors' Tests & Zilla parishad Tests. Postal Tuition offered Previous years Questions / Answers & Summaries also available for above Tests.

Apply to ACCOUNT TEST INSTITUTE. MADRAS - 8.

వాయిదాలపై ట్రాన్సిస్టరు



వెంటనే 10/- లు చెల్లించి ట్రాన్సిస్టరు పొందండి. ఎపాన్ మోడలు కేబిండ్ అత్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర రు. 265/-

CAPITAL TRADERS (VAV)
P. B. 1477 DELHI-6

సోవియట్ యూనియన్ గురించిన విశేషాలు తెలిపే గ్రంథం
(అక్టోబరు విప్లవానికి సంబంధించినది)

లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు	215 పే	1-30
మధ్య ఆసియాలో సోషలిజం-రోనల్యాకోవ్	124 పే	1-00
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర	988 పే	2-00
నా స్మృతిపథంలో లెనిన్ - క్లారాజెట్కిన్	115 పే	1-00
సోషలిజం - వర్తమానం - భవిష్యత్తు - మొమొజాన్	85 పే	0-20
హిస్సార్ లోయ లుక్నిట్‌స్కీ	75 పే	0-35

పోస్టేజీ అదనం

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్ బజారు, హైదరాబాద్.

ADMARK



అతడు రిక్షా త్రొక్కుతూ నాలుగు రాళ్ళు సంపాదిస్తుండేవాడు. లఘుపరిశ్రమ నొకదానిని ఆరంభించ వలెనని కలలు కంటుండేవాడు.

ఈ రోజు అహ్మద్ అలీ వర్ధిల్లుతున్న పరిశ్రమను స్థాపించి, సాలీనా రూ. 4 లక్షల విలువగల వ్యాపారమును సాగిస్తున్నాడు.



అతనిదగ్గర పెట్టుకోవడగ్గ మూలధనం లేకపోయింది. అయితే గొప్ప సామర్థ్యం, పట్టుదలను ప్రదర్శించేడు. అందుచేత, స్టేట్ బ్యాంక్ వెంటనే అతనికి కావలసిన ఋణ మనిచ్చింది. ఆ ఋణంతో అతని కలలు నిజమయినవి. సాహసులను, సామర్థ్యం, విశ్వాస్యత, అనుభవము గల్గిన పరిశ్రమవేత్తలకు పరిశ్రమలు ప్రారంభించుటకును, వానిని విస్తరించుటకును, స్టేట్ బ్యాంక్ ఋణములిస్తారు. మీరు శక్యమైన ఉద్దేశములున్న వారైతే, పనిని చివరంట సాధించు సామర్థ్యముగల వారైతే మా దగ్గరకురండి. మీ ఉద్దేశము కార్యరూపము దాల్చుటకు మేము సహాయపడగలమేమో!

స్టేట్ బ్యాంక్ సేవనిమిత్తం

S.402 TL

విశాలాంధ్ర పత్రిక తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాదంబరి రాజగోపాలరావు, ప్రజాశక్తి సంస్థ తరపున పేరూరి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రెస్సు, విజయవాడ.